## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ(జత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ    نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ    وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 23

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**04 జూన్ 2020, 11 షవ్వాల్ 1441, హి.ఖ 04 ఎహ్సాన్ 1399, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاٰتُوا الْيَتٰمٰۤى اَمْوَالَهُمْ وَلَا تَتَبَدَّلُوا الْخَبِيْثَ بِالطَّيِّبِ ۪ وَلَا تَاْكُلُوْۤا اَمْوَالَهُمْ اِلٰۤى اَمْوَالِكُمْ ؕ اِنَّهٗ كَانَ حُوْبًا كَبِيْرًا ○ (النساء:3)

" అనాథల సంపత్తి వారికి ఇచ్చి వేయుము. పవిత్ర వస్తువులకు బదులు, అపవిత్ర వస్తువులను తీసుకొనకుడు. వారి ఆస్తిని తమ ఆస్తిలో కలుపుకొని తినకుడు. నిశ్చయముగా ఇది మహా పాపము" (నిసా: 03).

**ఆరాధకుడి, సంరక్షకుడి జంటతో కూడ ఒక శాశ్వితమైన జీవితపు మధురానుభూతి లభించును. సూఫీలు ఇలా బోధిస్తుంటారు: ఈ మధురానుభూతులు పొందిన వారు ప్రపంచము మరియు దాని అనుభూతలన్నింటిపై అట్టి మధురానుభూతికే అధిక ప్రాధాన్యతనిచ్చెదరు. ఒకవేళ జీవితం మొత్తంమీద వారికి ఒక్కసారి అయినా ఈ మధురానుభూతి దక్కినచో వారు అందులోనే లీనమైపోతారు.**

**ఉపదేశము: హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నాకు తీవ్ర ఆందోళన కల్గుతుంది. అప్పుడప్పుడు నా ఈ బాధ నా ప్రాణాలను తీస్తున్నట్లుగా అనిపిస్తుంది. ఒక్క రోజు రొట్టె తినాలనే కోరిక కలగనిచో వెంటనే వైద్యుడి వద్దకు వెళ్ళుతారు. ఎంతగా ప్రాధేయపడుతాడు. ఎంతగా బ్రతిమలాడుతాడు, డబ్బులు ఖర్చుచేస్తుంటాడు. తినే కోరిక కలగాలని దు:ఖిస్తుంటాడు. అదే విధముగా తన భార్యతో సుఖమును పొందని వ్యక్తి కొన్ని సార్లు భయాందోళనకు గురై ఆత్మహత్య చేసుకోవడానికి కూడ సిద్ధపడుతాడు. అధిక మరణాలు ఈ కోవకు చెందినవే. కాని ఎంతటి దురదృష్టం! ఆ హృద్రోగి మరియు ఆ ఆకాంక్షరహితుడు తన ప్రార్థనలలో తృప్తి లభించడం లేదని ఎందుకు ప్రయత్నించడు?. అతని ప్రాణాలు ఎందుకు ఆందోళనతో బలహీనం చెందవు.? ప్రాపంచిక ప్రయోజనాలు, ఆనందాల కొరకు ఎన్ని విధాలుగా ప్రయత్నించును. అయినా కూడ శాశ్వితమైన, స్వచ్ఛమైన సుఖాల దాహాన్ని, ఆకాంక్షను పొందలేడు. ఎంతటి దురదృష్టవంతుడు. ఎంతటి బహిష్కృతుడు. తాత్కాలిక, అంతమొందు అభిరుచుల వైద్యం కొరకు ప్రయత్నించును, పొందును. మరి శాశ్వితమైన, భవిష్యప్రయోజితమైన అభిరుచుల వైద్యం సాధ్యం కాదా?. సాధ్యమే. తప్పకుండా సాధ్యమవుతుంది. కాని అందుకు నిజాయితితో, నిర్వీర్యామముగా అన్వేషించవలెను, పైగా స్థిరత్వమైన అడుగులు వేయవలెను. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఒక సందర్భమున సత్పుర్షులను మహిళలతో పోల్చడం జరిగింది. అందులో కూడ ఒక అంతర్యము, ఒక రహస్యం గలదు. విశ్వసించిన వారిని మరియం మరియు ఆసియాలతో పోల్చడం జరిగింది. అనగా అల్లాహ్ తాలా అన్యారాధుల నుండే విశ్వాసులను పుట్టించును. మొత్తానికి మహిళలతో పోల్చడంలో వాస్తవానికి అతిసూక్ష్మమైన ఆంతర్యం గలదు. అనగా ఏ విధముగానైతే స్త్రీ, పురుషుల మధ్య ఒక అనుబంధము ఉంటుందో, అదే విధముగా ఆరాధకుల, సంరక్షకుని మధ్య ఒక అనుబంధము ఉంటుంది. ఒకవేళ ఒక మహిళ పూర్తిగా తన భర్తను అనుసరించినచో, ఒకరు మరొకరిపై మోహింపబడినచో ఆ జంట ఒక శుభప్రదమైన, లాభదాయకమైన జంటగా నిలుస్తుంది. లేనిచో కుటుంబ వ్యవస్థ చిన్న భిన్నమైపోతుంది. వైవాహిక లక్ష్యము నెరవేరదు. పురుషుడు మరొక చోటకు వెళ్ళి, వ్యక్తిత్వాన్ని చెడగొట్టుకొని అనేక రకాల రోగాలను కొని తెచ్చుకుంటాడు. గజ్జి, తామర వంటి రోగాల భారినపడి ప్రాపంచికత నుండే బహిష్కృతుడవుతాడు. ఒకవేళ సంతానం కల్గినచో కొన్ని తరాల వరకు ఈ రోగాల పరంపరయే కొనసాగుతుంది. మరోవైపు అతని భార్య తప్పుడు దారులు త్రొక్కుతుంది, కుటుంబ గౌరవ మర్యాధలను మంట కల్పుతుంది. అయినా కూడ నిజమైన సుఖమును పొందలేకుండును. మొత్తానికి ఒక జంట విడిపోయినచో ఎన్ని దుష్పరిణామాలు, ఎన్ని దురాగతాలు పుట్టుకొచ్చునో అదే విధముగా మానవుడు ఆధ్యాత్మికత నుండి దూరమైనచో నిరాధారుడై, ఏకాకిగా మిగిలిపోవును. ప్రాపంచిక జంట కన్న ఎక్కువగా కష్టాలకు గురి అవుతాడు. ఏ విధముగానైతే భార్య, భర్తల జంటతో ఒక అద్భుత జీవితం ఏర్పడుతుందో, అదే విధముగా ఆరాధకుడి, సంరక్షకుడి జంటతో కూడ ఒక శాశ్వితమైన జీవితపు మధురానుభూతి లభించును. సూఫీలు ఇలా బోధిస్తుంటారు: ఈ మధురానుభూతులు పొందిన వారు ప్రపంచము మరియు దాని అనుభూతలన్నింటిపై అట్టి మధురానుభూతికే అధిక ప్రాధాన్యతనిచ్చెదరు. ఒకవేళ జీవితం మొత్తంమీద వారికి ఒక్కసారి అయినా ఈ మధురానుభూతి దక్కినచో వారు అందులోనే లీనమైపోతారు. కాని సమస్య ఏమిటనగా, ఈ ఆంతర్యమును గూర్చి తెలియని వారు ప్రపంచములో అధిక సంఖ్యలో ఉన్నారు. వారి నమాజ్‌లు కేవలం ఆటల వలే ఉంటాయి. ఆపై వారి హృదయం ఒక విధమైన బద్ధకము, ఇరుకాటంనకు గురై కేవలం కూర్చోవడం, లేవడం వంటి కదలికలు మాత్రమే చేయుదురు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 140, ప్రచురణ 2018)

### ఖాదియాన్ దారుల్ అమాన్‌లో ఉపశాఖల వార్షిక సమావేశాల నిర్వాహణ:

**సయ్యదినా హ(జత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కరుణతో భారతదేశపు ఉపశాఖల (అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్యా, లజ్నా ఇమాఅల్లాహ్) వార్షిక ఇజ్తిమాల కొరకు 16,17,18 అక్టోబర్, 2020 తేది (శుక్రవారం, శనివారం, ఆదివారం)లను అనుమతించ్చారు.**

**కావున ఉపశాఖలకు చెందిన సభ్యులు మరియు సభ్యురాల్లందరు ఖాదియాన్ దారుల్ అమాన్‌లోని ఆధ్యాత్మిక వాతవరణంలో నిర్వహించే ఈ వార్షిక సమావేశంలో పాల్గొనుటకు నేటి నుండే దుఆలు చేస్తూ సంకల్పంతో సన్నహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:**

(గత సంచిక తరువాత) "నేను పద్యాల పుటలు చదవడం ప్రారంభించగానే అందులో ఈ పద్యము వచ్చినది."

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో అద్భుత తేజస్సు గలదు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికియే అద్భుత వజ్రవైఢూర్యం.

నేను ఈ పద్యమును ప్రారంభము నుండి చివరి వరకు శ్రద్ధతో చదివాను. ఫలితముగా నాలో ఏర్పడిన భావతత్వం వలన నా కన్నుల వెంట నాకు తెలియకుండానే కన్నీటి దారులు ప్రవహించసాగెను. నేను చివరి పంక్తికి,

"వాస్తవానికి మహత్యములు నేడు బహిర్గతము కాకున్నను –ముహమ్మద్ (స) శిష్యుడి ద్వారా అవి నేడు బహిర్గతమగును."

వరకు చేరుకోగానే ఇంతటి అద్భుత మహత్యమును ప్రదర్శించు ఆ మహా పురుషుని సాన్నిహిత్యం లభించినచో ఎంత భాగుండునో అని హృదయములో ఆ కాంక్ష మెదలయ్యెను. ఆ తరువాత నేను ఆ పద్యమును పూర్తిగా చదివి ఆ పుటను త్రిప్పి చూడగా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి మరో పద్యపు లేఖనమును పొందినాను.

నలువైపుల నా దృష్టిని కేంద్రికరించి చూసాను.– హజ్రత్ ముహమ్మద్ (స) వంటి ధర్మమును, నేను ఎక్కడ చూడలేదు.

ఈ పద్యమును కూడ చదువుచూ,

"అవిశ్వాసుడు, మోసగాడు, కపటుడు, అని నాకు నామకరణం చేసారు – సమాజ చింతనలో ఎన్నో పేర్లు పెట్టబడ్డాయి నాకు."

నేను ఈ పంక్తి వరకు చేరుకోగానే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) నామము అవిశ్వాసుడు మోసగాడు, కపటుడు అని పిలుచూ వారిపై నా హృదయములో చాల కోపం కల్గినది. మౌల్వీ ఇమామోద్దీన్ (ర) గృహము నుండి బయటికి వచ్చినచో ఆ మహాపురుషున్ని గూర్చి తెలుసుకోవలనే తపన నాలో కల్గుచుండెను. అందుకే వారి రాక కోసం ఎదురు చూస్తున్నాను. మౌల్వీ గారు ప్రాంగణంలోకి రాగానే ఈ పద్యాలు ఏ మహా పురుషునివి. వారు ఏ యుగానికి చెందినవారని నేను ప్రశ్నించగా, మౌల్వీ గారు (ర) ఈ వ్యక్తి పేరు మౌల్వీ గులాం అహ్మద్. వారు తానే మసీహ్ మరియు మహ్ది నని కూడ వాగ్ధనం చేసినారని, గుర్దాస్‌పూర్ జిల్లా ఖాదియాన్ గ్రామములో నేటికి యున్నారని సమాధానం ఇచ్చిరి. ఆ సమధానం వినినా వెంటనే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ)గారి కోసం నా నోటి నుండి వచ్చిన మొదటి పదం,

"ప్రపంచ మొత్తములో వీరిని మించిన ముహమ్మద్ ప్రవక్త అభిమాని మరొకరు లేరు కావచ్చును." (హయాతె ఖుదూసి పుట 16–18)

ప్రియ శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అనుచర వర్గంలో ఒకరు ముహమ్మద్ అబ్దుల్లాహ్ గారు ఉండేవారు, వారు ఉన్నత చదువులు చదువక పోయినను, సమయస్ఫూర్తితో సమాధానం ఇచ్చే వారి లక్షణం వలన వారిని ఆచార్యులని పిలుచుకొనే వారు. వారు చాలా స్వచ్ఛత గలవారు. కాని క్రోపము, ఉద్రేకముల సమయంలో అప్పుడప్పుడు వారు తమ సమతూల్యతను పోగొట్టుకునే వారు. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారి సమావేశ మందిరంలో ఒక అనుచరుడు ఫలాన చోట, ఫలాన వ్యతిరేకుడు హుజూర్ గారిని ఉద్దేశించి చాలా చులకనగా మాట్లడినాడు, దూషించినాడని, తెల్పగా ఈ ఆచార్యుల వారు చాలా ఉద్రేకమునకు లోనై, ఒకవేళ అక్కడ నేను ఉన్నచో అతని తలను పగల కొట్టి వాడినని సమాధానం ఇచ్చిరి. అందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అలా చేయకుడదని, మనము సహనం, ఓర్పు రెండింటినీ ప్రదర్శించాలని వారికి నచ్చజెప్పిరి. అందుకు ఆ ఆచార్యుల వారు కోపంలో ఉన్నందున ఆవేశంతో ఇలా అనిరి. వా! మీ నాయకున్ని (హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను) ఎవరైన ఏమైన అన్నచో వెంటనే వారిని ముబాహిల కోసం ఆహ్వానించి, వారిని నరకమునకు పంపుతారు. కాని మేము మాత్రం మా గురువుని ఎవరైన, ఏమైన అన్నచో సహనం వహించలా?.

శ్రోతలారా! ఆచార్యుల వారు ఇక్కడ దురసుగా వ్యవహరించారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ను మించి సహనం పాటించిన వారు ఈ ప్రపంచములో ఎవరున్నారు?, ఎక్కడున్నారు?, అయినా కూడ ఈ చిన్న వాక్యము ద్వారా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) గారికి గల అభిమానం బహిర్గతమవుతుంది. ఇందుకు ఉదా॥ ఈ ప్రపంచములో మరెక్కడా మనకు లభించదు.

శ్రోతలారా! హజ్రత్‌ముహమ్మద్ (స) గారి పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎంతో పౌరుషం ఉండేది. చూపరులకు పదునైన ఖడ్గంలా కనిపించేది. ఈ క్రమంలో ఒక వాక్యము వినిపించెదను. ఇది ఒక ముస్లిమేతర ధార్మిక నాయకుడిని వాక్యం. అతడు ఆ కాలంలో ఎంతో, ధైర్యంగా హజ్రత్ ముహమ్మద్ (స) కు వ్యతిరేకముగా దూషణలు చేసేవారు. అతని నాలుక వారి (స) కు వ్యతిరేకముగా కత్తెర వలె పని చేసేది. ఒకసారి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) రైలు కోసం ఎదురు చూస్తూ స్టేషన్‌లో కూర్చుండిరి. ఆ వ్యక్తి వారి వద్దకు వచ్చి వారి (అ) కి సలాము చేసెను. అతని సలాంకు హుజూర్ (అ) ఎలాంటి సమాధానం ఇవ్వకుండా తమ దృష్టిని మరొక వైపు త్రిప్పుకొనిరి. అతడు రెండవసారి రెండవ వైపుకు తిరిగి సలాం చేసేను. అయినా కూడ హుజూర్ (అ)గారు మౌనం పాటించిరి. అందుకు ఆ ముస్లిమేతర ధార్మిక పండితుడు నిశబ్దంగా వెనుదిరిగి వెళ్ళి పోయెను. అక్కడ వున్న అనుచరులలో ఒకరు బహుశా హుజూర్ గారు అతని సలామును వినలేదు కావచ్చునని భావించి, హుజూర్ సన్నిధికి వెళ్ళి, హుజూర్ ఫలాన వ్యక్తి మీకు సలాములు తెల్పినాడు అని విన్నవించెను. ఆ అనుచరుడి నోటి వెంట ఆ పదాలు వినగానే

"మన ప్రవక్తను దూషించుచూ, నాకు సలాములు తెల్పుచున్నాడా,"

అని హుజూర్ (అ) ఆవేశంతో సమాధానం ఇచ్చిరి.

గౌరవనీయులైన శ్రోతలారా! హుజూర్ గారికి ఎంతో మంది హిందువులు, సిక్కులు, మొ॥ వారు మిత్రులు గలరు. వారందరితో ఎంతో అన్యోన్యతతో మెలిగే వారు. కాని ఒకసారి పౌరుషం చూపవలసిన సమయం వచ్చినప్పుడు వారు తప్పకుండా పౌరుషంను ప్రదర్శించేవారు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (ర) గారు, హుజూర్ గారికి ప్రవక్త (స) పట్ల గల పౌరుషంను గూర్చి వివరించుచూ ఒక వాక్యమును ఇలా వినిపించిరి. "రెండవ ఖలీఫా గారు మాకు ఇలా వినిపించే వారు. డిసెంబర్ 1907వ సం॥లో ఆర్యులు వచూవలి లాహౌర్‌లో జల్సా ఏర్పాటు చేసారు. ఆ జల్సాకు ఇతర ధర్మాల వారిని ఆహ్వానించిరి. వారి ఆహ్వానాన్ని స్వీకరించి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఒక ఉపన్యాసంను వ్రాసి, హజ్రత్ మౌల్వీ హకీం నూరోద్దీన్ (ర) గారి పర్యవేక్షణలో కొంతమంది జమాఅత్ సభ్యులను ఆ జల్సాలో పాల్గొనుటకు పంపిరి. కాని ఆర్యులు నిబంధనలను ఉల్లంఘిస్తూ వారి ఉపన్యాసములో హజ్రత్ ముహమ్మద్ (స) ని దూషించు పదములను చాలా కఠినముగా ఉపయోగించిరి. ఆ కార్యక్రమము గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కు సమాచారం అందగానే వారు (అ) మన జమాఅత్ సభ్యులు ఆ సమావేశం నుండి ఎందుకు లేచి బయటకు రాలేదని వారిపై ఆక్రోషంను ప్రదర్శించిరి. అంతే గాకా హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించు సమావేశంలో ఒక ముస్లిం వ్యక్తి కూర్చొని ఉండడం అత్యంత అల్పమైన విశ్వాసి లక్షణమన్ని కూడ తెల్పిరి. ఆ సందర్భములో వారి (అ) ముఖము ఎర్రగా మారినది. అంతేగాకా మన సభ్యులు ధార్మిక పౌరుషంను ప్రదర్శించలేదని, ఆర్యులు దూషించడం ప్రారంభించిన వెంటనే అక్కడి నుండి రావలసినదని వారు (అ) చాలా కోపగ్రస్థులైరి." (సీరతుల్ మహ్ది, భాగము1, ఉల్లేఖనం సంఖ్య 196) (12వ పేజీలో చదువుము)

# జుమా ప్రసంగం

గత కొన్ని రోజులలో మృతి చెందిన కొందరు మృతుల గురించి నేనిప్పుడు ప్రస్తావింతును. వీరిలో ప్రతి ఒక్కరు విభిన్న వృత్తికి చెంది వుండిరి, విభిన్న పనులు చేస్తుండిరి, విద్యార్హతలు వేర్వేరుగా వుండెను, కాని వారందరిలో సంయుక్తంగా ఉన్న ఒక విషయమేనమనగా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవారు, తమ బైఅత్ ప్రతిజ్ఞను తమకు సాధ్యమైనంత వరకు నెరవేర్చేవారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ హక్కును చెల్లించేవారు, అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల సంపూర్ణ విశ్వసనీయత, విధేయత వహించేవారు,

నేను ప్రస్తావించదలచిన మృతులలో మొదటి వ్యక్తి మన సంస్థ ముబల్లిఘ్ జుల్ఫిఖార్ అహ్మద్ అమానక్ గారు రీజనల్ ముబల్లిఘ్ ఇండోనేషియా. వీరు 21 ఏప్రిల్ తేదీన 42 సం॥ల వయసులో మరణించారు. **ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.** వీరు 1978 మే 24న నార్త్ స్మాత్రాలో జన్మించారు.

18 సంవత్సరములు వివిధ ప్రాంతములలో సంస్థ ముబల్లిఘ్‌గా సేవలందించు అనుగ్రహము వీరు పొందారు. వీరు వివిధ ప్రాంతాలలో ముబల్లిఘ్‌గా కూడ సేవలందించారు. వీరి భార్య గౌ॥ మర్యమ్ సిద్ధీఖహ్, నలుగురు పిల్లలు జాజిబ్, ఆయిషా, ఖౌలా, ఖైరహ్ ఫాతిమాను వీరు వెనుక విడిచినారు. ఖైరహ్ నసీర్ ఖైషరహ్ నసీరహ్ 15 సం॥ల కంటే చిన్న వారే. కుమారుని వయసు 15 సం॥లు. చిన్నమ్మాయి 8 నెలల పాప. వీరందరు వఖ్ఫె నౌ పథకములో చేర్చబడిరి.

ప్రస్తవించబడనున్న రెండవ మృతుడు గౌ॥డాక్టర్ పీర్ మహమ్మద్ నఖీయొద్దీన్ గారు. వీరు పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌కు చెందినవారు. వీరు ఏప్రిల్ 18వ తేదిన మృతి చెందినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు మృతి చెందుటకు ఒక వారం పది రోజుల ముందు వీరికి వ్యాపించినటు వంటి కరోనా వ్యాధి లక్షణాలు బయటపడ్డాయి. ఫలితముగా వారిని ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది.

మృతుడు తన జ్ఞాపకార్థం ఒక భార్య, ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలను వదిలి వెళ్ళేను. అందరికి వివాహములు జరిగినాయి. అందరు వేరు వేరుగా కాపురాలు చేసుకుంటున్నారు. పీర్ ముహమ్మద్ నఖీయొద్దీన్ గారి తల్లి తరుపు నుండి, తండ్రి తరుపు నుండి అందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంగారి అనుచరుల వారసులే. వీరి వంశ వృక్షము ఒక దశలో హజ్రత్ సూఫి అహ్మద్ జాన్ గారితో కలుస్తుంది.

ప్రస్తావించబడుచున్న మూడవ జనాజ గౌ॥ గులాం ముస్తఫా గారిది. వీరు ఇక్కడే యు.కేలో ఉండేవారు, ఆ తరువాత తల్ఫోర్డ్‌కు మాకాం మార్చారు. వీరు ఇక్కడి ప్రైవైట్ సెక్రటరి కార్యాలయంలో స్వచ్ఛంధ సేవకులు. వీరు ఏప్రిల్ 25న 69 సంవత్సరాల వయస్సులో మృతి చెందినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

అల్లాహ్ తాలా ఈ మృతులందరి స్థాయిని పెంచుగాకా! అల్లాహ్ తాలా మరియు అతని ధర్మము పట్ల వారు చూపించిన విధేయత, మరియు వారు తాము చేసిన బైఅత్ వాగ్దానమును నెరవేర్చుటకు చేసిన ప్రయత్నములకు మించిన ప్రేమాభిమానాలతో వారితో వ్యవహరించుగాకా!.అల్లాహ్ తాలా వీరి సంతానాన్ని కూడ తమ సంరక్షణలో సురక్షితముగా కాపాడుగాకా!. అల్లాహ్ తాలా వారికి వారి పూర్వికుల సత్కార్యములను అలవర్చుకొని వాటిని నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!.వారి పూర్వికులు వారి కోసం చేసిన దుఆలు అల్లాహ్ తాలా వారికి పక్షంలో పూర్తి చేయునుగాకా!. (ఆమీన్)

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 01 మే 2020 ( 01 హిజ్రత్ 1399 హి.ష) తేదీన మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్‌లో ప్రసంగించిన జుమా ప్రసంగం.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత కొన్ని రోజులలో మృతి చెందిన కొందరు మృతుల గురించి నేనిప్పుడు ప్రస్తావింతును. వీరిలో ప్రతి ఒక్కరు విభిన్న వృత్తికి చెంది వుండిరి, విభిన్న పనులు చేస్తుండిరి, విద్యార్హతలు వేర్వేరుగా వుండెను, కాని వారందరిలో సంయుక్తంగా ఉన్న ఒక విషయమేనమనగా ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవారు, తమ బైఅత్ ప్రతిజ్ఞను తమకు సాధ్యమైనంత వరకు నెరవేర్చేవారు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం బైఅత్ హక్కును చెల్లించేవారు, అహ్మదియ్య ఖిలాఫత్ పట్ల సంపూర్ణ విశ్వసనీయత, విధేయత వహించేవారు, ప్రజా హక్కులు చెల్లించేవారు, ఇస్లాం అందమైన బోధనపై ఆచరింపజేయుటకు అల్లాహ్ తఆలా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దాసున్ని పంపినందున ఈ ఆచరణకు పూర్తిగా ప్రతిరూపంగా వీరు నిలిచారని నిరూపించారు.

ఒక విషయములో వీరందరిలో కలిసి వుండిరని నేను చెప్పాను. ఒక్క విషయమే కాదు అనేక విశిష్టతలు వీరందరిలో కలిసి వుండెను. ఈ సంఘటనలన్నిటిని విన్న తర్వాత ఈ కాలములో అవతరించిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం విధేయత వహించనట్లయితే దాసునికి దేవునికి మధ్య నిజమైన సంబంధము ఏర్పడు మార్గము వారు మనకు నేర్పించారని నమ్మకము కలుగును. తద్వారా సజీవమైన దేవుని గురించి పరిపూర్ణ నమ్మకము, అతని ఇష్టము ప్రకారము రాజీ పడు గొప్ప ప్రామాణికమునకు మనము చేరుకోచ్చును.

నేను ప్రస్తావించదలచిన మృతులలో మొదటి వ్యక్తి మన సంస్థ ముబల్లిఘ్ జుల్ఫిఖార్ అహ్మద్ అమానక్ గారు రీజనల్ ముబల్లిఘ్ ఇండోనేషియా. వీరు 21 ఏప్రిల్ తేదీన 42 సం॥ల వయసులో మరణించారు. **ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.** వీరు 1978 మే 24న నార్త్ స్మాత్రాలో జన్మించారు. వీరి తండ్రి పేరు షహ్‌రూల్ దమాంక్ కాగా వీరి తాత (దాద) పేరు షహ్‌నూర్ దమాంక్. వీరి కుటుంబములో వీరి దాదా ద్వారా అహ్మదియ్యత్ ప్రవేశించినది. వారు 1944వ సం॥లో మౌలానా జీనీ దహ్‌లాన్ గారి ద్వారా బైఅత్ చేసిరి. సంస్థ ముబల్లిఘ్ జుల్ఫిఖార్ గారు 1997 సం॥ నుండి 2002 సం॥ వరకు జామిఅ అహ్మదియ్య ఇండోనేషియాలో చదువుకొన్నారు. ఆ కాలములో అక్కడ కొన్ని సంవత్సరముల కోర్స్ మాత్రవే చదివించబడేది. 18 సంవత్సరములు వివిధ ప్రాంతములలో సంస్థ ముబల్లిఘ్‌గా సేవలందించు అనుగ్రహము వీరు పొందారు. వీరు వివిధ ప్రాంతాలలో ముబల్లిఘ్‌గా కూడ సేవలందించారు. వీరి భార్య గౌ॥ మర్యమ్ సిద్ధీఖహ్, నలుగురు పిల్లలు జాజిబ్, ఆయిషా, ఖౌలా, ఖైరహ్ ఫాతిమాను వీరు వెనుక విడిచినారు. ఖైరహ్ నసీర్ ఖైషరహ్ నసీరహ్ 15 సం॥ల కంటే చిన్న వారే. కుమారుని వయసు 15 సం॥లు. చిన్నమ్మాయి 8 నెలల పాప. వీరందరు వఖ్ఫె నౌ పథకములో చేర్చబడిరి.

అక్కడున్న మన ముబల్లిఘ్ మీరాజ్ దీన్ గారిట్లు తెలిపిరి. జుల్ఫిఖార్ గారు ఎంతో విజయవంతమైన, శ్రామిక ముబల్లిఘ్. ఎక్కడ వారిని

నియమించినా శిక్షణ, సంప్రదింపులు, ప్రచార కార్యక్రమాలను ఎంతో గొప్ప రీతిలో నిర్వహించేవారు. వీరు ప్రతి ఒక్కరితో నిర్మలంగా సంభాషించేవారు. అందరితో స్నేహపూర్వకంగా వ్యవహరించేవారు. ఎవరిని కలిసినా ఎల్లప్పుడు చిరునవ్వుతో పలుకరించేవారు. ఎప్పుడు ఏదియును అడిగేవారు కాదు. ఎల్లప్పుడు దుఆ చేయాలని తాకీదు చేసేవారు. ఒక జీవిత సమర్పితునిలో ఈ విశిష్టత వుండవలెను. ఏదైనా అడగదలచినచో ఎల్లప్పుడు అల్లాహ్ తఆలాను అడగవలెను. సంస్థను అడగకూడదు. ప్రతి జీవిత సమర్పితుడు అవలంభించ వలసిన ప్రత్యేకత ఇది. అల్లాహ్ తఆలా కృపానుసారము అధిక సంఖ్యలో బైఅత్‌లు చేయించిన ముబల్లిఫీన్లలో వీరు పరిగణింపబడుతారు. ఇదే కారణమున సంస్థ నిర్వహనలో ఇక్కడికి 2018 సం॥లో జల్సకు రావడానికి వీరికి అవకాశము లభించినది. ప్రచార మైదానములో వీరు ఎల్లప్పుడు మంచి ప్రణాళికతో ముందుకెళ్లేవారు. కనుక వారికి ప్రతి చోట సఫలము లభించేది. ఇదే విధంగా వీరి విశిష్టతలను తెలుపుచు ఆసిఫ్ ముఅయ్యన్ సంస్థ మురబ్బి గారిట్లు వ్రాసిరి. వీరు అనేక విశిష్టతలు కలిగి వుండిరి, ఎంతో సత్కార్యులు, వినమ్రులు, విధేయులుగా వుండిరి. వీరు గత కొంత కాలము నుండి అనారోగ్యముగా వుండిరి. అనారోగ్య రోజులలో కూడ సంస్థ సేవలకు ప్రాధాన్యతనిచ్చేవారు. ఆసిఫ్ గారికి వారితో కలిసి, వారి ఆధ్వర్యములో పని చేయు భాగ్యము కలిగినది. ఆసిఫ్ గారిట్లు వ్రాశారు. కీ॥శే॥ రియావు రాష్ట్రములోని రీజన్ ముబల్లిఫ్‌గా సేవలందిస్తున్నప్పుడు నేను వారి వద్దకు వెళ్లితిని. వీరు గొప్ప నాయకత్వ లక్షణాలతో పని చేయించేవారు. రాష్ట్రములోని వివిధ ప్రభుత్వ సంస్థలతో వీరు గట్టి సంబంధములు ఏర్పరచుకొనిరి. ఇందు వలన అనేక సార్లు వివిధ విశ్వవిద్యాలయములలో ప్రసంగము చేయు అనుగ్రహము వీరికి లభించినది. ఇంతే కాక రాష్ట్రములోని lost generation (వెనుకబడిన జనాభా)ను సంప్రదించి వారికి సంస్థ గురించి పరిచయం అందించారు. మొత్తం రాష్ట్రములో ఇటువంటి ప్రయత్నమును కొనసాగించారు. సంగీగీ నామము గల ఒక లోకల్ జమాఅత్‌ను సుమారు 20 సం॥ల తర్వాత వీరు మరల ఏర్పరచు అనుగ్రహము పొందారు. అక్కడ lost generation అనబడు వారిని సంప్రదించుటకు వీరు నావ ద్వారా చిన్న చిన్న ద్వీపములలో రోగిగా వున్నను ధైర్యము చేస్తూ ప్రయాణించేవారు. ఒక్క ద్వీపము నుండి మరో ద్వీపము వరకు గంట గంటన్నర ప్రయాణము చేయవలసి వచ్చేది. సేవ చేయు శక్తి నాలో వున్నంత వరకు చివరి శ్వాస వరకు నేను సేవ చేస్తానని వీరు అనేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ పర్యటనల వలన నాలుగు కుటుంబాలు జమాఅత్ లో చేరెను. వీరు డయాలసిస్ వలన ఆసుపత్రిలో చికిత్స పొందుతుండిరి. ఇటువంటి పరిస్థితిలో కూడ ఒక లోకల్ సమావేశములో పాల్గొన్నారు. మీరింత ఇబ్బంది ఎందుకు పడుతున్నారని అక్కడ ఒక లోకల్ యువకుడు ప్రశ్నించగా నాకు ప్రాణమున్నంత వరకు నేను జమాఅత్ కార్యక్రమాలన్నిటిలో పాల్గొనుటకు ప్రయత్నిస్తానని సమాధానమిచ్చారు. నేను రోగినే కాని సదా సంస్థ ధార్మిక పనులలో నిమగ్నము కావాలని నేను ఆశిస్తున్నాను. ప్రతి జీవిత సమర్పితునికి వుండవలసిన స్ఫూర్తి ఇది. చిన్న చిన్న ఇబ్బందుల వలన కొందరు సాకులు తెలుపు విధంగా సాకులు తెలుప కూడదు.

ఇదే విధంగా అక్కడున్న ముజఫ్ఫర్ అహ్మద్ మురబ్బి గారిట్లు వ్రాశారు. వారితో కలిసి జామిఅలో చదివే భాగ్యము నాకు కలిగినది. చివరి సారి వారితో ఖాదియాన్‌లో కలిసినాను. అనగా వారితో కలిసి ఖాదియాన్ వెళ్లాను. బహుశ ఈ సంవత్సరమే ఖాదియాన్ వెళ్లారు. ఖాదియాన్ ప్రయాణము కంటే ముందు వీరు తీవ్ర అనారోగ్యముతో బాధపడుతుండిరి. ఓ అల్లాహ్! ఖాదియాన్‌ను సందర్శించేంత వయసు ప్రసాదించమని దుఆ చేసేవారు. వారిట్లనే వారు. బైతుల్లాహ్ అనగా ఖానాకాబాలో ఉమ్రహ్ చేసే అనుగ్రహము అల్లాహ్ తఆలా కల్పించెను. వర్తమాన ఖలీఫాతో భేటి అగు అవకాశము కూడ లభించెను. ఇప్పుడు ఖాదియాన్‌ను సందర్శించు కోరిక మలిగిలే వున్నది. అల్లాహ్ తఆలా కృపానుసారము వారి ఈ కోరిక కూడ పూర్తి అయినది. ఖాదియాన్‌ను సందర్శించు అనుగ్రహము వారికి లభించినది. ఈ సంవత్సరం జల్స కాలేదు. కాని అంతకు ముందే వీరందరు అక్కడికి చేరుకుంటిరి. ఈ విధంగా అక్కడ స్వతంత్ర్యముగా ప్రార్థన చేయు అవకాశము కూడ లభించినది. ఈ మురబ్బి గారిట్లు వ్రాసిరి. ఖాదియాన్‌లో తీవ్రమైన చలి వాతావరణము వలన వీరి ఆరోగ్యము మరింత క్షీణించెను. కావున త్వరగా వారు ఇండోనేషియాకు తిరిగి రావలసి వచ్చెను. ఇంతటి సంక్లిష్ట పరిస్థితిలో కూడ వారి కోరిక పూర్తి అయినది. బైతుద్దుఆ, మస్జిద్ ముబారక్‌లో నమాజులు చదువు, దుఆ చేయు అనుగ్రహము లభించినది. వారింకా ఇట్లు వ్రాశారు. వీరిని వీల్ చైర్‌లో కూర్చొనబెట్టుకొని నేను వారిని బహిష్తి మఖ్బరహ్ కూడ తీసుకెళ్లాను. అక్కడ కూడ వారు దుఆ చేశారు. వీరు చాలా శ్రామిక ముబల్లిఫ్‌గా వుండిరి. తీవ్ర అనారోగ్యములో సైతం వీరు మనోధైర్యం కోల్పో లేదు. జమాఅత్ ఏ సేవ వారికి అప్పగించినను ఉత్తమ రీతిలో నిర్వహించేవారు. సాజిద్ నామము గల మరో మురబ్బి గారిట్లు వ్రాశారు. సీనియర్ అయినను వీరు జూనియర్లతో ప్రచార విషయములలో సలహా తీసుకుకొనుటలో సంకోచించేవారు కాదు. అతి వినయము, నిరాడంబతర వారి స్వభావములో వుండెను. కీ॥ శే॥ ఎంతో దృఢ సంకల్పము కలిగి వుండిరి. గత సంవత్సరం వీరు వ్యాధికి గురైనను సుదీర్ఘ ప్రయాణము చేసి ఖుద్దాముల్ అహ్మదియ్య ఇజ్తిమాలో పాల్గొన్నారు.

బాసూకీ గారిట్లు వ్రాశారు. వీరు ముబల్లిఫ్ ఇంచార్జిగా వున్నప్పుడు నేను నియమింపబడిన తర్వాత గత మూడు సంవత్సరములు నేను వీరి ఆధ్వర్యములో సేవలందించాను. ప్రచార కేంద్ర కార్యాలయములో మీటింగ్ జరిగినప్పుడు ప్రచార కార్యక్రమాల గురించి, ప్రజలకు సేవలందించుట, ముబల్లిఫీన్లను సంప్రదించి వారితో మాట్లాడేటప్పుడు లేదా ప్రచార ప్రణాళికలను రచించేటప్పుడు చాలా ఉత్తమ రీతిలో ప్రచార కార్యక్రమాలను రూపొందించేవారు. ప్రచారకులను, లోకల్ ముబల్లిఫీన్లను సమన్వయపరచి వారితో మంచిగా పనులు తీసుకొనుటలో మంచి అనుభవముతో పని చేసేవారు. బైఅత్‌ల సంఖ్యను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయవలెను, తద్వారా పని చేసే ప్రచారకులకు ఉత్సాహము కలుగునని వారు నాతో చెప్పేవారు. బైఅత్‌ల సంఖ్యను కూడ చూస్తూ ప్రచారకులకు తెలుపుచుండవలెను. వారిని కూడ అడిగి తెలుసుకోవలెను. అప్పుడే ప్రచారకులు క్రియాశీలకంగా మారుతారు. అనంతరం క్రొత్తగా చేరిన వారిని ఇతర వ్యవస్థలో కూడ భాగస్వాములుగా చేయవచ్చును.

మురబ్బి అయిన సర్‌మద్ గారిట్లు వ్రాసిరి. ప్రచార కార్యక్రమాలను రూపొందిచుటలో వారొక ప్రత్యేక స్ఫూర్తి కలిగి వుండేవారు. మేము ఉత్తర స్మాత్రా రీజన్‌లో బున్తుపానే నుండి రాష్ట్ర సరిహద్దుల ప్రాంతము సూసా వరకు ప్రచార నూతన మార్గములను తెరుచుకొనుటకు ప్రణాళికలు రూపొందించే వారము. అప్పుడు వారు చాలా ధైర్యము, నమ్మకముతో వివిధ కార్యక్రమాలు, ప్రణాళికలు సిద్ధము చేశారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ పథకము ఒక సుదీర్ఘ కాలము పని చేసెను. అనంతరం ఆర్థిక ఇబ్బందుల వలన కొంత ఆటంకము ఏర్పడినది. కాని వారి ఈ పథకమునకు ఉత్తమ ఫలితములు వచ్చినవి. క్రొత్తగా బైఅత్ చేసినవారు అధికంగా ఇదే ప్రాంతము నుండి వచ్చారు. ఎన్నడు నిరాశ పడకూడదు,






ప్రచారము చేయుట మన బాధ్యత, విత్తనము నాటుట మన కర్తవ్యము. దాని పంట మరొకరికి అందవచ్చునని చెప్పేవారు. సారాంశమేమనగా చాలా దృఢ సంకల్పి, విశ్వసనీయతతో తమ సమర్పణను నెరవేర్చారు.

అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారు బైఅత్ ప్రతిజ్ఞను నెరవేర్చారు. సమర్పణ ప్రతిజ్ఞను ఎంతో అందంగా పూర్తి చేశారు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి భార్య, వారి పిల్లలను అల్లాహ్ తఆలా తమ రక్షణలో వుంచుకొంటూ తాను స్వయంగా వారి పోషణకు బాధ్యుడగును గాక!

ప్రస్తవించబడనున్న రెండవ మృతుడు గౌ॥డాక్టర్ పీర్ మహమ్మద్ నఖీయొద్దీన్ గారు. వీరు పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌కు చెందినవారు. వీరు ఏప్రిల్ 18వ తేదిన మృతి చెందినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు మృతి చెందుటకు ఒక వారం పది రోజుల ముందు వీరికి వ్యాపించినటు వంటి కరోనా వ్యాధి లక్షణాలు బయటపడ్డాయి. ఫలితముగా వారిని ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. ప్రారంభములో వారి ఆరోగ్యం నిలకడగానే ఉన్నది. కాని ఒక్కసారి ఏప్రిల్ 18వ తేదిన వారు ఆనారోగ్యమునకు గురికాగా, ఐ.సి.యు విభాగానికి మార్చినారు. ఆ విభాగములోనే వారు సాయంత్రము వేళ అల్లాహ్ సన్నిధికి చేరుకున్నారు. మృతుడు తన జ్ఞాపకార్థం ఒక భార్య, ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలను వదిలి వెళ్ళేను. అందరికి వివాహములు జరిగినాయి. అందరు వేరు వేరుగా కాపురాలు చేసుకుంటున్నారు. పీర్ ముహమ్మద్ నఖీయొద్దీన్ గారి తల్లి తరుపు నుండి, తండ్రి తరుపు నుండి అందరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంగారి అనుచరుల వారసులే. వీరి వంశ వృక్షము ఒక దశలో హజ్రత్ సూఫి అహ్మద్ జాన్ గారితో కలుస్తుంది. వీరి తండ్రి గారి తండ్రి హజ్రత్ పీర్ మజ్‌హరుల్ హఖ్ మరియు వీరి తల్లి గారి తండ్రి హజ్రత్ మాష్టర్ నజీర్ హుస్సేన్ గార్లకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో గొప్ప స్థానము పొందిన భాగ్యము గలదు. హజ్రత్ పీర్ మజ్‌హరుల్ హఖ్ గారికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హుతో ఖాదియాన్‌లోని మదర్స అహ్మదియ్యాలో సహవిధ్యార్థిగా విధ్యనభ్యసించు భాగ్యము కూడ దక్కినది. వీరుఉ బాల్యంలోనే లుధియానా నుండి ప్రస్థానం చేసి ఖాదియాన్‌కు చేరుకున్నారు. సుమారుగా 6 నెలల వరకు పీర్ మజ్‌హరుల్ హఖ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి గృహములో బస చేయు భాగ్యమును పొందినారు. మృతుని తల్లి గారు హకీం ముహమ్మద్ హుస్సేన్ మర్హూం ఈసా గారి మనుమరాలు. డాక్టర్ పీర్ నకీయొద్దీన్ గారు వీరు 1946లో జన్మించారు. అనగా వీరి వయస్సు 74 సంవత్సరాలు ఉంటుంది. వీరు 1947లో దేశ విభజన సమయంలో తమ కుటుంబంతో పాటు ఖాదియాన్ నుండి ప్రస్థానం చేసి ముందుగా లాహెూర్ కు చేరుకున్నారు. ఆ తరువాత వహాడి జిల్లాకు చెందిన మెల్సీలో నివాసంను ఏర్పర్చుకున్నారు. 1970లో వీరు నష్తర్ మెడికల్ కాలేజి నుండి ఎం.బి.బి.ఎస్‌ను పూర్తి చేశారు. 1975 మరియు 76లో ఇస్లామాబాద్‌కు మకాం మార్చారు. ఫలితముగా వీరికి ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రియైన పోలీ క్లీనిక్‌లో ఉధ్యోగం లభించినది. చాలా కాలం వరకు వీరు ఆ ఆసుపత్రిలోనే ఉధ్యోగం చేశారు. ఆ తరువాత ఉధ్యోగం వదిలి ఈరాన్‌కు వెళ్ళిపోయారు. రెండు మూడు సంవత్సరాల వరకు వీరు అక్కడ నివాసం ఉన్నారు. ఆ తరువాత పాకిస్తాన్‌కు తిరిగి వచ్చారు. అలా స్వయముగా తమ ఒక క్లీనిక్‌ను ఇస్లామాబాద్‌లో ప్రారంభించారు. గత 25 నుండి 30 సంవత్సరాలుగా వీరు తమ స్వంత క్లీనిక్‌నే నడుపుకుంటూ వచ్చారు. అల్లాహ్ తాలా అనగ్రహం వలన చాలా సఫలీకృతులైన డాక్టర్‌గా పేరు గడించారు. పేదలకు ఎనలేని సేవలందించారు.

ఇస్లామాబాద్‌కు చెందిన అమీర్ జమాఅత్ డాక్టర్ అబ్దుల్ బారి గారు ఈ విధముగా వ్రాసారు: డాక్టర్ పీర్ నఖీయొద్దీన్ గారు గత 12 సంవత్సరాలుగా జమాఅత్ అహ్మదియ్య ఇస్లామాబాద్‌లో ఖాజిగా సేవలందిస్తున్నారు. వీరి తీర్మాణాలన్నియు పవిత్ర ఖుర్‌ఆన్ మరియు సున్నత్‌లను అనుసరించే ఉండేవి. ఫలితముగా ప్రత్యర్థ వర్గాలు వారి తీర్మాణాన్ని సంతోషముగా స్వీకరించేవి. వీరు ఎంతో చిరునవ్వు స్వభావం గలవారు. అందరితో కలసి మెలసి ఉండేవారు, ప్రేమించేవారు, దయాగుణం గలవారు, పేదల పెన్నిది, అందరి మన్నలు పొందిన స్వభావికులు. ప్రతి ఒక్కరిని చిందించే చిరునవ్వుతో కలిసేవారు. వృతి పరంగా వీరు డాక్టర్ అయినందున రాత్రింభవళ్ళు వీరు దేవుని ప్రాణుల సేవలో ఎల్లప్పుడు ముందు ముందు ఉండేవారు. జమాఅత్ పేద సభ్యుల కొరకు, నిరాధారులైన రోగుల కొరకు వీరి ఆసుపత్రి ఎల్లప్పుడు తెరిచే ఉండేది. వారు అనేక సందర్భాలలో ఎలాంటి ఫీజు తీసుకోకుండానే అందరికి సేవలు అందించేవారు. కేవలం జమాఅత్ సభ్యుల వరకే పరిమితం కాకుండా అన్యులకు కూడ వారి మనస్సు, వారి ఆసుపత్రి ఎల్లప్పుడు తెరిచే ఉండేవి. ప్రజా శ్రేయస్సును ఆకాంక్షించేవారు. వీరి పరిచయం చాలా దూరం వరకు వ్యాపించినది. వారిలో అహ్మదీయేతరులు కూడ అధిక సంఖ్యలో ఉన్నారు. అల్లాహ్ తాలా వారికి ప్రసంగించు నైపుణ్యంను కూడ ప్రసాదించాడు. అందుకే అహ్మదీయేతరుల వరకు జమాఅత్ సందేశాన్ని చేరవేయుటలో ఎలాంటి అవకాశాన్ని వృధా చేసుకునే వారు కాదు. అట్టి పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ సందేశాన్ని చేరవేసేవారు. మరల వీరు ఇలా వ్రాసారు. డాక్టర్ గారు నాతో ఒకసారి ఇలా అన్నారు. 1970లో డాక్టర్ పీర్ నఖీయొద్దీన్ గారు ఎం.బి.బి.ఎస్ ఉత్తీర్ణత సాధించిన సమయంలో నేను మా తాతాగారైన హజ్రత్ పీర్ మజ్‌హరుల్ హఖ్ గారిని కలుసుకోవడం కొరకు రబ్వా వెళ్ళాను. అప్పుడు వారు మా వంశంలోనే నేను మొట్టమొదటి డాక్టర్ అనే శుభవార్తను వారు నాకు అందించారు. మా తాతా గారు నా విషయంలో చాలా ఆనందించారు. ఆ తరువాత వారు కొన్ని సూచనలు ఇచ్చారు. వాటితో పాటు వారు ఇచ్చినటు వంటి గొప్ప సూచన ఏమిటనగా " నీ వద్దకు వచ్చే రోగులకు వైద్యం చేస్తూనే వారి కొరకు దుఆలు కూడ చేయగలవు. ఎందుకనగా ఏ వైధ్యుడైతే తన రోగి కొరకు దుఆ చేయకుండా కేవలం తన వైద్యంపైనే నమ్మకాన్ని కల్గి ఉంటాడో అతడు ఒక విధముగా అన్యారాధన చేసినట్లగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తెల్పినారు" అని హితబోధ చేశారు. మరల ఈ డాక్టర్ గారు ఈ విధముగా తెల్పినారు: డాక్టర్ నఖీయొద్దీన్ గారు మరల ఈ విధముగా నాతో అన్నారు. నేను వైద్యవృత్తిని ఎంచుకొని సుమారుగా 50 సంవత్సరాలు అవుతుంది. ఈ 50 సంవత్సరాలలో నేను మా తాతా గారి ఉపదేశమును పాటిస్తూనే వచ్చాను. నా వద్దకు వచ్చే రోగులకు తక్కువ ఖర్చులోనే వైద్యం చేయడమే గాకుండా, వారితో ఉత్తమముగా వ్యవహరిస్తాను. అంతేగాకుండా వారి కోసం ప్రతిరోజు క్రమబద్ధముగా రెండు రకాతుల నఫిల్ నమాజ్‌లు సల్పుతూ వారి కోసం దుఆ చేసేవాడిని. ఈ విధానాన్ని మన జమాఅత్ డాక్టర్లుగాని, వైద్యులు గాని అనుసరించాలి. కేవలం తమ అనుభవం, నైపుణ్యంపైనే నమ్మకం పెట్టుకోకుండా, కేవలం మందులపైనే నమ్మకం పెట్టుకోకుండా రోగులకు వైద్యం అందిస్తూనే వారితో సత్ప్రవర్తనతో నడుచుకుంటూ వారి కోసం దుఆలు కూడ చేయాలి. ఒకవేళ నఫిల్ నమాజ్‌లు సల్పినచో ఇంకా మంచిది.

వారి శ్రీమతిగారు ఉజ్మానఖీ గారు ఈ విధముగా తెల్పినారు: నా

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

భర్త చాలా వినమ్రత, స్వచ్ఛత, అభిమానం గల అహ్మదీయుడు. ధర్మ ప్రచారం చేయాలనే కోరిక వారికి అధికముగా ఉండేది. వారు తమ జీవితంలో అనేక మందిని బైఅత్ చేయించు భాగ్యమును పొందారు. వందల మందితో అహ్మదీయ్య సత్యమును స్వీకరింపజేశారు. అనేక మంది భయంతో, మరో రకమైన కారణంతో అహ్మదియ్యత్‌ను స్వీకరించడం లేదు. కాని వారిని మాత్రం అహ్మదియ్య సత్యతను స్వీకరించునట్లు చేశారు. వారికి నోటి మాటలు రాకుండా చేశారు. ఆ తరువాత కూడ వారితో అనుబంధాలు చక్కగానే కొనసాగేవి. మరల వారి శ్రీమతిగారు డాక్టర్ గారు తెల్పిన విషయాన్నే ఇట్లు వ్రాసారు: వారికి రోగుల పట్ల ఉన్నటువంటి అభిమానం వలన రోగుల కొరకు ప్రతి రోజు రెండు రకాతుల నఫిల్ నమాజ్‌లు సలుపేవారు. మరల ఇట్లు తెల్పినారు: రోగుల పట్ల వారికి ఉన్నటువంటి ఆ అభిమానం వలనే ఈ మహామ్మారి సమయంలో కూడ తమ రోగులు ఇబ్బందులకు గురి కాకూడదని వారు క్లీనిక్‌కు వెళ్ళేవారు. జ్వరం రావడం వలన వారు సెలువు తీసుకున్నారు. మరల వారిట్లు వ్రాసిరి. రోగులను పరీక్షించడం, వారి పట్ల శ్రద్ధ చూపడం, వారి కొరకు దుఆలు చేయడం వంటి విశిష్టతలే గాకుండా ఎంతో విధేయత కల్గిన కుమారుడిగా, ఆదర్శప్రాయమైన భర్తగా, అప్యాయత అనురాగాలను పంచే తండ్రిగా, సోదరసోదరీమణులకు ఒక మిత్రుడిగా చాలా శ్రద్ధ తీసుకునేవారు, అందరి శ్రేయస్సును కోరుకునేవారు. దైవంతో సజీవ సంబంధము, అధికముగా దుఆలు చేయువారు. ప్రాణాదాత, స్థిరత్వంగల ఆ దైవం వారి దుఆలకు సమాధానాలు కూడ ఇచ్చేవాడు. మరల వారిట్లు తెల్పిరి. మా కుమార్తేకు వివాహమై చాలా సంవత్సరాలు గడిచినను వారికి ఎలాంటి సంతానం లేకుండెను. వారి సంతానం కోసం చాలా దుఆలు చేసేవారు. ఒకరోజు రాత్రి మేము మా కుమార్తే ఇంట్లో ఉన్నసమయంలో వీరు తహాజ్జుద్ నమాజ్ కొరకు వాష్‌రూంలో నుండి వజూ చేసుకొని బయటికి వచ్చి లేదా నమాజ్‌లో కొద్ది సేపు వంగి ఉన్నారు. ఏమైందని వారిని అడుగగా, ఇక్కడ మంచంతో పాటు ఒక బాలుడు కనిపించాడు. అనగా వారికి దివ్య స్వప్నంలో చూపించడం జరిగింది. మరొకరు ఆ దృశ్యం దివ్య స్వప్నంలో కనిపించినట్లుగా తెల్పినారు. ఆ బాలుడు మంచంపై ఉన్నాడు. కావున బహుశా క్రింద పడుతాడని నాకు అనిపించినది. అందుకే ఆ బాలుడిని పట్టుకోవడం కోసం వంగినాను అని సమాధానం ఇచ్చారు. అలా కొన్ని రోజుల తరువాత అల్లాహ్ తాలా వారిని కనికరించాడు. అలా వారి కుమార్తేకు కుమారుడు జన్మించెను. వాస్తవానికి డాక్టర్లు కూడ వారికి సంతానం కల్గు విషయంలో నమ్మకాన్ని ఇవ్వలేక పోయారు. అల్లాహ్ తాలా ఆ బాలుడిని కూడ సత్యవంతుడిగా, జమాఅత్ సేవకుడిగా తీర్చిదిద్దుగాకా!. వారి మేనల్లుడు మరియు అల్లుడు అయినటు వంటి అర్షద్ ఏజాజ్ గారు ఈ విధముగా వ్రాసారు. మృతులు బంధుత్వ పరంగా మా పెద్ద మేనమామ. అందుకే నాకు జ్ఞానం వచ్చినప్పటి నుండి వారిని గూర్చి చాలా విన్నాను, వారి పద్ధతులను చూశాను. చాలా దుఆలు చేసేవారు, పేదల పెన్నిది, నిస్వార్థ జీవి, అతి సంక్లిష్టమైన సమయంలో కూడ అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలను అనుసరించేవారు. జమాఅత్ పరంగా, లేదా కుటుంబ పరమైన లేదా ప్రాపంచిక పరమైన ఏ సమస్య వచ్చినను ముందుగా పెద్ద మామ వద్దకే వెళ్ళాలి, వారి నుండి సలహాలు తీసుకోవాలనే ఆలోచన మాకు కలిగేది. వారి మేన మామగారైన డాక్టర్ నఖీయొద్దీన్ గారు ఎం.టి.ఏను గూర్చి చూసిన ఒక దివ్యస్వప్నంను గూర్చి మరల ఇట్లు తెల్పిరి: బహుశా 2010కి చెందిన ఘటన ఇది. అప్పట్లో ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన మొబైల్ ఫోన్‌లు ఉండేవి కావు. ప్రత్యేకించి పాకిస్తాన్‌లో. కావున వారిట్లు తెల్పిరి: నేను ఒకరోజు మామ వద్ద కూర్చొని వారు చెప్పుతున్న విషయాలను శ్రద్ధగా వింటున్నాను. వారు నాకు ఇలా తెల్పినారు. కొన్ని రోజుల క్రితం నేను ఒక దివ్య స్వప్నంను చూశాను. అజాన్ ఇచ్చినట్లుగా ఒక వినికిడి వినిపిస్తుంది. కొందరు వెంటనే తమ జేబులలో నుండి ఒక పరికరాన్ని బయటికి తీసి తమ చెవులకు పెట్టుకోసాగారు. దానిని గూర్చి తెలుసుకోగా, ఖలీఫతుల్ మసీహ్ గారి జుమా ప్రసంగానికి సమయమైనదని, అందరు ప్రత్యక్షముగా జుమా ప్రసంగాన్ని వింటున్నారని తెలిసింది. ఈ విషయాన్ని ప్రస్తావించుతూ నేడు ప్రతి వారం ఆ దృశ్యం పూర్తి గావడంను మనము చూస్తున్నాము అని తెల్పినారు.

మరల వారిట్లు వ్రాసారు: హజ్రత్ సూఫి అహ్మద్ జాన్ గారి వంశానికి చెందినందుకు కేవలం తన అదృష్టంగా భావించకుండా ఇతర కుటుంబ సభ్యులకు కూడ అల్లాహ్ తాలాతో ఒక పటిష్ట అనుబంధాన్ని ఏర్పర్చుకోవాలని సూచించేవారు. కేవలం ఒక మహాత్ముని కుటుంబానికి చెందినంత మాత్రమున అది గొప్పతనంను అందించదు, స్వయముగా ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకోవడమే అసలైన గొప్పతనమని వారు సూచించేవారు. జమాఅత్ ప్రచారం చేయాలనే ఉత్సాహం వారికి ఎల్లప్పుడు ఉండేది. ఒక విధముగా చెప్పదలచినచో ఈ విషయంలో వారికి ఒక పిచ్చి ఉండేది. ఈ విషయాన్ని డాక్టర్‌గారు వారి శ్రీమతి కూడ వ్రాసారు. వీరిని గూర్చి అనేక మంది లేఖలు వ్రాసారు. వాటినన్నింటిని ఇక్కడ ప్రస్తావించడం సాధ్యం కాదు. వారందరు కలసి వ్రాసిన విషయమేమనగా వారు ఎంతో ఉత్సాహంగా ప్రచారం చేసేవారు. ఎంతో స్పష్టముగా పవిత్ర ఖుర్‌ఆన్ నిదర్శనాలతో ధర్మప్రచారం చేసేవారు.

జల్సా సాలానా సమయంలో ప్రత్యేకించి అహ్మదీయేతరులను తమ గృహానికి ఆహ్వానించేవారు. ఆ తరువాత రుచికరమైన వంటలతో వారికి ఆతిథ్యం అందించేవారు. వారికి జల్సాను చూపించేవారు. అలా వారు జమాఅత్ సందేశాన్ని అందించే మార్గాలను తెరిచేవారు. మరల ఇట్లు వ్రాసిరి. కరోనా వ్యాపిస్తున్న సమయంలో కూడ వీరు తమ క్లీనిక్‌కు వెళ్ళకుండా ఉండేవారు కాదు. నేను అనేక సార్లు ఫోన్ చేసి క్లీనిక్‌కు వెళ్ళకూడదని వారికి నచ్చజెప్పాను. వారికి జాగ్రతలు చెప్పాను. అందుకు వారు ఒకవేళ డాక్టర్ ఇంట్లో కూర్చొని ఉన్నచో రోగుల పరిస్థితి ఏమౌతుంది అని ప్రశ్నించేవారు. ఆపై ఆధారాలు కూడ చూసేవారు. అందుకు నేను నిస్సహాయుడిని అయ్యేవాడిని. అనారోగ్యం అధికమైనప్పటికి వారు క్లీనిక్‌కు వెళ్ళేవారు. నేను కేవలం సేవ చేయుటకే ఇక్కడి వస్తున్నాను. ఇక్కడ ఒక బాధ్యతను నెరవేర్చుతున్నాను, అంతేగాని డబ్బులు సంపాదించడం లక్ష్యం కాదుకదా? అని పదే పదే అనేవారు.

వారి ఒక కుమార్తే నూరీన్ ఆయిషా నూరొద్దీన్ గారు ఈ విధముగా వ్రాసినారు. మా తండ్రి గారు చాలా కరుణా, దయా స్వభావపు మరియు దుఆలు చేయు తండ్రిగారిగా నిలిచారు. అన్ని విషయాలలో వారు దుఆలు చేసేవారు. ఆపై అల్లాహ్ తాలాతో తమ అనుబంధాన్ని పటిష్టం చేసుకోవాలని ప్రత్యేకముగా సూచించేవారు. మరల వారిట్లనిరి. ఏ విషయంలోనైన దుఆలు చేయమని కోరగా, నేను దుఆలు చేస్తాను కాని ముందుగా మీరు కూడ దుఆలు చేయండి అని తెలిపేవారు. ఆ తరువాత అల్లాహ్ తాలాతో మార్గదర్శనం పొంది, నాకు ఇలాంటి స్వప్నం వచ్చినది లేదా అల్లాహ్ తాలా నాకు ఈ విధముగా తెల్పినాడు అని మాకు సమాధానం ఇచ్చేవారు. వృత్తి పరంగా అనేకులకు సేవచేసేవారు. వేలాది మందికి ఉచితముగా వైద్యం చేసేవారు. వారి మంచి చెడులు చూసేవారు. రోగులు నుండి చాలా తక్కువగా ఫీజు తీసుకునేవారు. పేద రోగులే అధికముగా వారి వద్దకు వచ్చేవారు. మరల వారిట్లు వ్రాసారు. మా తండ్రి గారు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All
Hatred for None

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్నికంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

కదులుతున్న ఖుర్‌ఆన్ వంటి వారు. ఏ విషయంలోనైన వారిని పరిష్కారం అడిగినచో ముందుగా వారు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని చదివి వినిపించేవారు, ఆ తరువాత అనువాదంను వినిపించేవారు. అలా నచ్చజెప్పేవారు. ఆపై ఖిలాఫత్‌తో చాలా అభిమానం ఉండేది. ఎం.టి.ఏ ద్వారా జుమా ప్రసంగం ప్రసారం కావడానికి ముందు ప్రజలు ఇంటికి వచ్చి జుమా ప్రసంగాన్ని వినాలని డిష్‌ను సరి చేసేవారు. ఖిలాఫత్ పట్ల ఉన్నటు వంటి అభిమానం వలనే జల్సా సాలాన సమయాలలో ముగింపు కార్యక్రమంలో ఇచ్చునట్టి ప్రసంగంను అహ్మదీయేతరులను ఇంటికి పిలిచి వారికి వినిపించేవారు. బైఅత్ కార్యక్రమాన్ని కూడ చూపించేవారు. జల్సా కార్యక్రమాలను కూడ చూపించేవారు. వాటితో పాటు ఇంటికి వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు కూడ చేసేవారు. ఆపై వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులని అనేవారు.

వారి మరొక కుమార్తె వర్దా గారిట్లు వ్రాసారు: బాల్యం నుండే మాకు నమాజ్ చదవడం, పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారయణం చేయడం, ఉపవాసాలను పాటించడం, చందాలను చెల్లించడం, ధాన ధర్మాలు చేయడంవంటివి అలవాటు చేశారు. సోదర సోదరీమణుల వివాహం చేసినప్పుడు కేవలం ధార్మికతను చూశారు. ఏనాడు కూడ ప్రాపంచిక భోగభాగ్యాలను గూర్చి ఆలోచించలేదు. ఏ కోరికైన వెంటనే నెరవేరదని, అందుకోసం సహనంను పాటించాలని, ఎల్లప్పుడు దుఆలు చేయాలనే విషయాన్ని బాల్యం నుండే మాకు నేర్పించారు.

వారి మరొక అల్లుడు అబ్దుల్ ఖుద్దూస్ గారు ఈ విధముగా తెల్పినారు: మా మామగారు నాతో ఒక తండ్రిగా వ్యవహరించేవారు. వారిని పదే పదే కలువాలనే కుతూహలం నాకు ఎందుకు ఉండేదనగా, వారి ద్వారా ఏదేని క్రొత్త విషయాన్ని లేదా ఏదైన సూక్తి యొక్క విశ్లేషణను మరేదైన సమస్యాత్మాక అంశాన్ని నూతన ఒరవడిలో నేర్చుకొనుటకు లభించేది. మరల ఇలా వ్రాసారు: నా వివాహం జరిగిన క్రొత్తలో నేను ఎక్కువ మొహమాటముగా ఉండేవాడిని. నిర్మొహమాటము ఉండడం నాకు తెలిసేది కాదు. కాని వారు చూపించిన ప్రేమాభిమానాల వలన నాలోని మొహమాటం పూర్తిగా దూరమైపోయింది. మరల ఇలా వ్రాసారు: వారికి ఎలాంటి ప్రాపంచిక విషయాలలో, రాజకీయ విషయాలలో, ఫ్యాషన్‌లలో, మారుతున్న జీవన విధానంలో ఎలాంటి ఆసక్తియే ఉండేది కాదు. ఆరాధనలు, పవిత్ర ఖుర్‌ఆన్ పారయణం, ధార్మిక పరిజ్ఞానం, సద్గుణాలతో వ్యవహరించడమే వారి అతి ముఖ్యమైన అంశాలు. దురాచారాలకు వ్యతిరేకముగా ఒక పర్వతము వలే నిలబడేవారు, వారిని ఎవ్వరు కూడ కదలించలేదు. వివాహ వేడుకలలో మరియు ఇతరాత్ర వేడుకలలో దురాచారాలను కఠినముగా అడ్డుకునేవారు. ఒకవేళ బాలికలు ఏదేని కార్యక్రమములో ఏవైన పద్యాలు గాని పాటలు గాని పాడినచో అందులో ఏ కోణములోనైన అన్యారాధన చిహ్నాలు కనిపించినచో వెంటనే అడ్డుకునేవారు. ఎంతో కఠినముగా అడ్డుకునేవారు. అదే విధముగా వారి కుమార్తె ఖుర్రతుల్ అయిన్ హాదియా మరల ఇలా తెల్పినారు: ఎవరి విషయంలోను మనస్సులో ఎలాంటి అయిష్టతను ఏర్పర్చుకోకూడదని మా తండ్రి గారు మాకు చెప్పేవారు. మీ అత్తంటి వారిని నీ సొంతవారిగా భావించుము, ఎవరిని కూడ మాట పూర్వకముగా లేదా ఆచరణ పరంగా బాధించకూడదని తెల్పేవారు. మరల వారు తమ కుమార్తెతో ఈ విధముగా అన్నారు: ఒక మంచి వారితో మంచిగా ఉండడం గొప్పతనం కాదు. వాస్తవానికి చెడ్డ వారితో కూడ మంచిగా వ్యవహరించడమే గొప్పతనం. ఇవే ఇస్లామీయ బోధనలు. వీటిని గూర్చియే నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మనకు ఈ విధముగా బోధించారు. ఈ సద్గుణాలే ఇతరులను మీ వైపు ఆకర్షింపజేయును. మీలో ఆసక్తిని కనబర్చును. మీ వైపు ఆకర్షితులవుదురు, మీ వైపు వచ్చేదరు. మరల ఇట్లనిరి. అలజడులు హత్య కంటే చాలా పెద్దపాపం. అందుకోసమే ఈ అలజడులను అడ్డుకోవడం కోసం సత్యవంతులై కూడ అసత్యుల వలే భయభ్రాంతులకు గురికమ్ము. ఈ విషయాన్ని కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు మనకు బోధించారు. ఈ బోధనలను ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు బోధించినచో ఒక అందమైన సమాజానికి పునాదులు వేయవచ్చును.

మరల వారి కుమారుడు పీర్ మొహియొద్దీన్ గారు ఈ విధముగా తెల్పినారు: ఒకరోజు ఒక స్వప్నంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారు మా ఇంటి వరండాలో కూర్చొని బోధించుచుండిరి. నేను కూడ వారికి ఎదురుగానే కూర్చొని ఉన్నాను. హుజూర్ గారు నన్ను ఉద్దేశిస్తూ ఇది కేవలం ఇళ్ళు మాత్రమే కాదు. ఇదొక రక్షణ వలయం. దీని ద్వారా మీకు ప్రయోజనం చేకూరుతుంది. కావున మీరు ఈ గృహాన్ని వదలి వెళ్ళకుము అని తెల్పినారు. ఆపై నన్ను మరల ఉద్దేశిస్తూ మీ తండ్రి గారు దైవ జనులు అని కూడ తెల్పినారు. మరల ఇట్లనిరి. మీ తండ్రి గారు నిశ్చయముగా దైవ జనుడనే విషయాన్ని నమ్ముము. పేదల పట్ల చాలా అభిమానం గలవారు. అనేక కుటుంబాలకు ప్రతి నెల నిత్యవసర సరుకులు, వారి పిల్లల స్కూల్ ఫీజ్‌లు, వైద్యం, మందులు వంటి వాటిని క్రమం తప్పకుండా అందించే బాధ్యతను తీసుకున్నారు. ప్రతి రోజు 50% రోగులను ఉచితముగానే పరీక్షించేవారు. అదే విధముగా వారి అల్లుడు అబ్దుస్సమద్ గారు ఈ విధముగా వ్రాసారు. పవిత్ర ఖుర్‌ఆన్‌తో వారికి అసాధరణమైన అభిమానం ఉండేది. ఎప్పుడైన ఆధారము ఇవ్వవలసి వచ్చినచో ముందుగా సూక్తిని పఠించి ఆ తరువాత అనువాదంను వినిపించేవారు. అహ్మదియేతరులతో సంభాషించేటప్పుడు ఎవరైన మిర్జా గులాం అహ్మద్ గారి సత్య నిదర్శనానికి సాక్ష్యం చూపమని అడిగినచో అందుకు నేను ఒక అద్భుతాన్ని అని సమాధాన మిచ్చేవారు. పైగా వారు ఒక సంపూర్ణమైన అహ్మదీయులు. తమ జమాఅత్ సభ్యుల పట్ల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఉన్నటువంటి నమ్మకానికి పూర్తి నిదర్శనముగా వీరు గలరు. వారిని ఎవరు కలిసిన కూడ కలిసిన వారిలో కూడ పుణ్య స్వభావాన్ని కల్గించే స్వభావం వారికి ఉండడం ఒక గొప్ప విశిష్టత. ఒక పుణ్యాత్ముడి విశిష్టత కూడ ఇదే అయ్యి ఉండాలి. వారి సాన్నిహిత్యంలో ఉండేవారు కూడ పుణ్యాత్ములు కావలెయును. కేవలం నేను ఒక అద్భుత నిదర్శనమని తెలుపడమే కాకుండా ఆధారాలతో అహ్మదీయేతరుల నోటిని మూయించేవారు. అహ్మదీయేతరులు తరుచుగా వీరిని చూసి, తనను తాను ఒక అద్బుత నిదర్శనమని తెల్పుకుంటున్నాడని హేళన చేసేవారు. అహ్మదీయులు ఒక్కటైనందున లేదా అహ్మదీయులందరు ఒకే బోధనను అనుసరిస్తున్నందున వారందరు ఒక సత్య నిదర్శనమని, ఒక అద్భుతమని, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యతకు నిదర్శనమని హేళన చేసేవారిని కూడ తమ అనుచరులుగా మలుచుకునే వారు. కావున ఈ ప్రామాణికమును ప్రతి ఒక్క అహ్మదీయుడు అలవర్చుకొనుటకు ప్రయత్నించవలెను. పూర్వము వెలువడిన నిదర్శనాలను అన్వేషించే బదులు స్వయముగా తామే ఒక నిదర్శనముగా నిలువవలెను.

అదే విధముగా అబ్దుర్రహూఫ్ గారు నాయబ్ అమీర్ ఇస్లామాబాద్ గారు ఈ విధముగా తెల్పినారు: అనేక మంది నాకు ఈ విధముగా తెల్పినారు. మాకు వీరు కాకుండా మరే డాక్టర్ తెలియదు, ఇప్పుడు మేము

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

ఏం చేయాలి అని బాధపడ్డారు. ఎంతో మంది జమాఅత్ పేద మిత్రులకు ప్రత్యేకముగా వైద్యం చేయించుకోవలసిన అవసరమే రాలేదు. వారు తరుచుగా డాక్టర్ గారితో మాట్లాడుటకు వచ్చేవారు, ఆ క్రమంలోనే వారి పరీక్షలు జరిగిపోయేవి. పైగా వారు వెళ్ళుతున్నప్పుడు మందులు కూడ ఇచ్చి పంపేవారు. డాక్టర్ గారే తమ కుటుంబానికి పెద్ద దిక్కు అని, వారిని సంప్రదించకుండా మేము ఏ పని చేసేవారము కాదని అనేక మంది అహ్మదీయేతర మిత్రులు కూడ వెల్లడించారు. కేవలం అహ్మదీయులే కాకుండా అహ్మదీయేతరులు కూడ వారితో సలహాలు తీసుకునేవారు. మరి కొందరు అహ్మదీయేతరుల కుటుంబాలు వారి వారి కుటుంబ తగాదాలను కూడ పరిష్కరించుకోవడానికి డాక్టర్ గారి వద్దకే వచ్చేవారు. ఎందుకనగా వారి క్లీనిక్ గత 40 సంవత్సరాలుగా అహ్మదీయేతరుల మధ్యలోనే ఉంది. ముందుగా తండ్రులు డాక్టర్ గారి వద్దకు వచ్చేవారు, ఆ తరువాత వారి కుమారులు కూడ పరిష్కారం కోసం డాక్టర్ గారి వద్దకే వచ్చేవారు. మరల వీరు ఇట్లనిరి. డాక్టర్ గారు అనేక మంది సమస్యలను కూడ నాకు తెలియజేసేవారు. కొందరు అహ్మదీయేతర వృద్ధులు మృతి చెందునప్పుడు వారు వారి పిల్లలకు " ఏదేని సమస్య వచ్చినచో డాక్టర్ నఖీ గారి వద్దకే వెళ్ళి పరిష్కరించుకోండని చెప్పి" తుది శ్వాస విడిచేవారు.

మరల వీరు ఇలా వ్రాసారు: గత సంవత్సరము 2019లో జూన్ మాసపు చివరి జుమాలో డాక్టర్ గారు జుమా నమాజ్ తరువాత నా కార్యాలయానికి వచ్చారు. ఆపై తలుపులు మూసి ఈ విధముగా తెల్పినారు. నేను మీకు ఒక విషయం చెప్పడానికి వచ్చాను. ఈ విషయం కేవలం నా భార్యకు మాత్రమే తెలుసు. నాలుగు రోజుల క్రితం నేను ఒక స్వప్నాన్ని చూశాను. యుద్ధ మైదానంలో శవాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. నేను అక్కడ నిలబడి ఉన్నాను. ఇలా నేను ఎందుకు అమరులలో పరిగణింపబడలేక పోవుచున్నాను అని ఆలోచిస్తున్నాను. అంతలో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి పిలుపు వినబడుతుంది. ఎవరికైతే 5 గాయాలు తగులుతాయో వారు కూడ అమరులే. మరల ఇట్లనిరి. నేను వెనుకకు తిరిగి చూసుకున్నాను. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక ఎత్తైన ప్రదేశంలో ఒక సైన్యాధికారిగా నిలబడి ఉన్నారు. డాక్టర్ గారు మరల ఇలా తెల్పిరి: నేను నా గాయాలను లెక్కించు కోసాగాను. 3 బాగా గాయాలైన గుర్తులతో పాటు కాలుపై ఒక తేలికపాటి గీసుకపోయిన గుర్తు గలదు. నేను చాలా అధికముగా అస్థాఘ్ ఫార్లు చేయడం ప్రారంభించాను. ఆ తరువాత నేను మేల్కొన్నాను. ఈ స్వప్నానికి అర్థం ఏమై ఉంటుంది? అని ఆలోచించ సాగాను. అంతలోనే నా మనస్సులో చందాలను ఒక్కసారి పరీక్షించి చూసుకోవాలి అనే ఆలోచనలు బలముగా రాసాగాయి. ఈ విషయంలో నేను అలసత్వంను వహించాను. మరుసటి రోజు ఉదయాన్నే నమాజ్ కొరకు మేల్కొనగా ఇప్పటి వరకు నేను చందాల విషయంలో లెక్కలె సరిగా చూసుకోలేదనే ఆలోచనలు వచ్చాయి. నేను వెళ్ళి ఉదయం వేళ కూర్చొని లెక్కలు వేసుకున్నాను. నిజముగా కొంత డబ్బు లెక్కలోకి రాకుండా ఉన్నది. మరల ఇట్లనిరి: వెంటనే నేను 10 లక్షల రూపాయల చెక్కును నేను సెక్రటరి మాల్ గారికి అందజేశాను. మరల ఇట్లనిరి: ఆరోజు నుండి చాలా అధికముగా ఇస్తాఘ్ఫార్లు చేయడం ప్రారంభించాను.

వారి మరొక అల్లుడు గౌ॥ ముజీబుర్రహ్మాన్ అడ్వకేట్ గారి కుమారుడు ఇలా తెల్పినాడు: నేను అనేక సార్లు వారి నుండి వారి బాల్యంకు చెందిన అనేక విషయాలను విన్నాను. అతి సంక్లిష్టమైన పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా అనుగ్రహము వలన, తల్లి దండ్రుల దుఆల వలన డాక్టర్‌ను అయ్యానని తెలిపేవారు. చివరికి నోట్‌బుక్స్ కొనుగోలు చేయలేని స్థితిని ఎదుర్కొన్నారు. అందుకని వారు వాడిపడేసిన లిఫాఫాలను ప్రోగు చేసుకొని వాటిపై నోట్స్ వ్రాసుకునేవారు. అదే విధముగా తమ గ్రామములోని స్కూల్‌లో చదువుకున్న రోజులలో కూడ అక్కడ వారికి గణితపు మాష్టర్ లేనందున ప్రక్క గ్రామానికి వెళ్ళి గణిత మాష్టార్ వద్ద లెక్కలు నేర్చుకొని వచ్చేవారు. ఆ తరువాత తమ గ్రామానికి వచ్చి తమ తరగతి విద్యార్థులకు ఇతర విద్యార్థులకు లెక్కలు నేర్పించేవారు.

క్రమం తప్పకుండా నమాజ్ సలుపు విషయంను గూర్చి ఒక ఘటనను వారు ఈ విధముగా తెల్పినారు: వారు బాల్యంలో ఉన్నప్పుడు వారు మరియు వారి సోదరి ఇరువురు కలసి ఆడుతూ పాడుతూ అలసిపోయి ఇషా నమాజ్ సలుపకుండానే నిద్రించారు. వారు ఏ విధమగా నమాజ్‌ను క్రమం తప్పకుండా చదువడం ప్రారంభించారో తెల్పునట్టి ఒక ఆసక్తి కరమైన సంఘటన ఇది. మరల ఇట్లనిరి. వారి తల్లి వారితో మీరు పడుకుంటానికి సిద్ధమైయ్యారు, ఇంతకు నమాజ్ చదివారా? అని ప్రశ్నించినది. అందుకు వారు బాలలైనందుకు నిద్రపోతూనే హాఁ చదివాము అని సమాధానమిచ్చారు. మరల ఇట్లనిరి. మధ్య రాత్రిలో మా తల్లి వచ్చి మమ్ము నిద్రలేపింది. ఆపై ఏడ్వ సాగింది. కారణం అడిగి తెలుసుకోగా, డాక్టర్ గారి తల్లి గారు మీరు నమాజ్ చదివామని నాతో అబద్ధము చెప్పారు. దేవుడు దివ్య స్వప్నం ద్వారాఈ విషయాన్ని నాకు తెల్పినాడని కారణం చెప్పింది. అందుకు ఆ రోజు తరువాత నుండి మేము ఎన్నడు నమాజ్ చదవడంను వదిలి వేయలేదు. ఇది ఘటణ. అహ్మదీ తల్లుల స్థాయి ఈ విధముగా ఉండవలెను. వారి తల్లికి వారి పిల్లల క్రమశిక్షణ విషయంలో, నమాజ్‌ల విషయంలో చింతన ఉండేది, అందుకోసము దుఆలు కూడ చేస్తూ ఉండేది. వారు బాధతాప్త మనస్సుతో దుఆలు చేసినప్పుడు అల్లాహ్ తాలా వారికి ఆ దృశ్యాలను కూడ చూపించాడు. మంచిది. నీవు అడుగుతున్నావు కదా! అలా అయినచో మీ పిల్లలు నమాజ్‌లు చేయలేదు, కావున వారిని నిద్ర లేపుము అని అల్లాహ్ తాలా తెలిపెను. అందుకే వారి తల్లి ఏడుస్తూ వారిని నిద్ర లేపెను. దాని ప్రభావం ఎంతగా పడిందనగా, జీవితాంతం మరల ఏ నమాజ్‌ను వదిలి వేయలేదు. అధికముగా వారు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల ఆధారముగానే సంభాషించేవారు. ఒకవేళ అల్లాహ్ తాలా ఒక పటిష్టమైన అనుబంధాన్ని ఏర్పర్చుకోనిచో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ హక్కును చెల్లించబడదు. ఎందుకనగా హుజూర్ అలైహిస్సలాం గారి అవతరణ ముఖ్యోద్దేశమే అల్లాహ్ తాలాతో ఒక పటిష్ట అనుబంధమను ఏర్పర్చడం.

అదే విధముగా వారి మరొక మేనల్లుడు డాక్టర్ అతాఉర్రాహ్మాన్ గారు ఈ విధముగా తెల్పినారు: పవిత్ర ఖుర్‌ఆన్‌ను చాలా శ్రద్ధతో చదివేవారు. ఖుర్‌ఆన్ బోధనల పట్ల చాలా నిగూఢమైన అవగాహనను


**హజత్ర్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్ మహ్ది మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసిక్త గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

కల్గి యుండేవారు. పెద్ద పెద్ద సూక్తులు కూడ వారు గుర్తుచేశారు. నేటి పాకిస్తాన్ పరిస్థితులలో కూడ డాక్టర్ గారు వ్యతిరేకులను ఇంటికి ఆహ్వానించివారికి జల్సా సాలాన కార్యక్రమాలను మరియు జుమా ప్రసంగాలను వినిపించేవారు. వారి ప్రచారం వలన అనేక మంది ప్రభావితులైనారు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అనేక మంది వారి ద్వారనే బైఅత్ కూడ చేశారు. అల్లాహ్ తాలా ఈ కీర్తిశేషుని స్థాయిని పెంచుగాకా!.

ప్రస్తావించబడుచున్న మూడవ జనాజ గౌ॥ గులాం ముస్తఫా గారిది. వీరు ఇక్కడే యు.కేలో ఉండేవారు, ఆ తరువాత తల్ఫోర్డ్‌కు మకాం మార్చారు. వీరు ఇక్కడి ప్రైవైట్ సెక్రటరి కార్యాలయంలో స్వచ్ఛంధ సేవకులు. వీరు ఏప్రిల్ 25న 69 సంవత్సరాల వయస్సులో మృతి చెందినారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

వీరు 1983లో మూడవ ఖలీఫా గారి కాలంలో బైఅత్ చేశారు. 1986లో వీరు లండన్‌కు వచ్చారు. ప్రారంభములో వీరు మస్జిద్‌లోనే ఉండేవారు. వారు ఇక్కడికి రావడంతోనే జీవిత సమర్పితమునకు దరఖాస్తు చేసుకున్నారు. వారు చాలా తక్కువగా చదువుకున్నందున బహుశా వారి అభ్యర్థనను స్వీకరించలేక పోయారు. అయినా కూడ వారు ఒక జీవిత సమర్పితుని వలే జీవితాన్ని కొనసాగించారు. ముందుగా వీరు వంటశాలలో, ఆ తరువాత కార్యాలయముతో పని చేయడం ప్రారంభించారు. వీటితో పాటు వారు తమ స్వంత వ్యాపారాన్ని కూడ విస్తృతం చేసుకున్నారు. అల్లాహ్ తాలా వారిపై చాలా అనుగ్రహాన్ని కురిపించాడు. చాలా రోజుల వరకు ఏమి లేకుండానే ఉన్నారు. ఆ తరువాత అల్లాహ్ తాలా శుభముల వలన కొద్ది మోతాదులో భూమిని కొనుగోలు చేశారు. ఆ తరువాత ఆ భూమిపై ఇంటిని నిర్మించుకొను భాగ్యము లభించినది. ఈ విధముగా అల్లాహ్ తాలా వారిపై చాలా అనుగ్రహించాడు. ఫలితముగా వారు పేదల కొరకు ఖర్చు చేసేవారు, జమాఅత్ కొరకు ఖర్చు చేసేవారు. కాని జీవితం మాత్రం జీవిత సమర్పితుని ప్రకారమే జీవించేవారు. నాలుగవ ఖలీఫా గారి కాలంలో మరియు నా ఖిలాఫత్ కాలంలో కూడ వారు తమ వ్యాపార విషయంలో ఇతర దేశాలకు వెళ్ళవలసి వచ్చినచో, చాలా రోజులు వ్యాపారానికి కేటాయించవలసి వచ్చినచో వీరు క్రమంగా సెలువులు తీసుకొని వెళ్ళేవారు. నేను ఫలాన ప్రాంతానికి వెళ్ళుచున్నాను కావున నాకు ఇన్ని రోజులు సెలువులు కావాలని అడిగేవారు. ఒక జీవిత సమర్పితుని వలే వారు సేవలందించారు. వాస్తవానికి వారు జీవిత సమర్పితులు కానప్పటికి తమను తాము మాత్రం వారు జీవిత సమర్పితుడననే భావిస్తున్నానని తెలిపేవారు. మొత్తానికి వారు ఎంతో శ్రద్ధతో, వారు చేసిన ప్రతిజ్ఞను, అనగా అల్లాహ్ తాలాతో వారు చేసిన వాగ్దానమును జీవితమును సమర్పిస్తున్నానని చేసిన వాగ్దానమును పూర్తి చేశారు. వారు జీవిత సమర్పితులా? కాదా? అని చూడకుండానే పూర్తిచేశారు.

మస్జిద్‌లో ఉంటున్న సమయంలో వారిని ఎవరో ఒకరు ఒక హోటల్‌లో పని చేయుటకు పంపించారు. అక్కడ వారికి వేయిటర్‌గా పని దొరికింది. వారికి ఆ పని నచ్చలేదు. అందుకని వారు వెంటనే ఆపనిని వదిలి వేసి వచ్చారు. ఆపై నేను ఏ పని చేయకున్నను నాకు డబ్బులు దొరుకుతున్నప్పుడు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి లంగర్ ఖానాలో గిన్నెలు, పల్లెములు తోమడం ఉత్తమం కదా? అని ఆలోచించేవారు. ఆ తరువాత వలీ షా గారితో పాటు మస్జిద్ ఫజల్ యొక్క వంటగదిలో పని చేయడం ప్రారంభించారు. ఆ తరవాత అంగరక్షక కార్యాలయములో కూడ కొంత కాలం డ్యూటి చేశారు. 1993లో వీరు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ గారి ప్రైవైట్ సెక్రటరి గారి కార్యాలయములో కూడ డ్యూటి చేశారు. ఆనాటి నుండి నేటి వరకు నేను ముందుగా తెల్పినట్లుగా ఎంతో ఉత్సాహంతో శ్రద్ధతో తమ డ్యూటీని చేసేవారు. వీరు వసియ్యత్ చేశారు, వీరి జ్ఞాపకార్థం వీరి భార్య మరియు ఇద్దరు కుమార్తేలు, ఒక కుమారుడు ఉన్నారు.

వారి భార్య మహ్‌మూద ముస్తఫా గారు ఈ విధముగా వ్రాసారు: నేను ముస్తఫా గారు సుమారుగా 34 సంవత్సరాలు కలసి జీవించాము. ఇన్ని సంవత్సరాల జీవిత కాలమంతయు వారు కేవలం ప్రతి అడుగును అల్లాహ్ తాలా కొరకే వేశారు. అనేక విశిష్టతలను కల్గి యుండేవారు. ఒక స్వచ్ఛమైన భర్తగా, తండ్రిగా, సోదరుడిగా, మిత్రుడిగా ఉండేవారు. బంధువు మిత్రుల మంచి చెడులను చూసేవారు. చాలా దూర దృష్టి గలవారు, ప్రతి ఒక్కరికి సహాయ సహకారములు అందించేవారు, నిస్వార్థముగా సేవలందించేవారు, ధైర్యవంతులు, నిర్భయం గలవారు. ఖిలాఫత్ కోసం మరణించుటకు కూడ సిద్ధపడేవారు. పదే పదే నాతో ఇలా అనేవారు. నేను పాకిస్తాన్‌లో బైఅత్ చేసినందున జీవితాంతము ఖిలాఫత్‌కు సమీపంలోనే ఉండాలని వాగ్దానం చేసుకున్నాను. ఆ కాలంలో వారి వద్ద ఎలాంటి వసతులు లేకుండెను. అయినా కూడ వారు తమ వాగ్దానాన్ని పూర్తి చేశారు. అల్లాహ్ తాలా వారికి అందుకు అనుకూలతలను సమకూర్చాడు. ఆర్థిక త్యాగాలలో ముందుండేవారు. నాకు బాగా గుర్తున్న విషయమేమనగా నాకు కుమారుడు జన్మించిన సమయంలో నేను నా భర్తతో నా వద్ద ఉన్నటువంటి ఆభరణాలలో సగం ఆభరణాలను జమాఅత్‌కు ఇస్తాను అని తెలుపగా వెంటనే మొత్తం ఎందుకు ఇవ్వకూడదని సమాధానం ఇచ్చారు. మరల వారిట్లు తెల్పిరి. ప్రారంభ రోజులకు చెందిన విషయం ఇది. ఆఫ్రికాలో మస్జిద్ నిర్మాణంను గూర్చి ప్రకటన వెలువడగా, ఆ సమయంలో మాకు ఉండడానికి ఇళ్ళు కూడ లేకుండెను. అయినా కూడ సంపాదించిన ధనమును మస్జిద్ నిర్మాణం కొరకు చందాగా ఇచ్చేవారు. తమపై ఖర్చు చేసుకోవడానికి పదే పదే ఆలోచించేవారు. కాని ఇతరుల విషయంలో ఖర్చు చేయుటలో ఏనాడు ఆలోచించలేదు. వారు ధర్మమునకు ప్రాధాన్యత ఇచ్చిన చోట తప్పకుండా ఒక స్వచ్ఛమైన విశ్వాసుని వలే ధార్మికతను మరియు ప్రాపంచికము పొందారు. అన్ని విషయాలు నాకు తెలియడం కొరకు అన్ని పనులలో వారు నన్ను తోడుగా పెట్టుకునేవారు. నాపై చాలా నమ్మకాన్ని కల్గి ఉండేవారు. మరల వారిట్లు తెల్పిరి: ముస్తఫా గారు తమ కుటుంబంలో ఒక్కరే అహ్మదీయులు. వారు బైఅత్ చేసిన సమయంలో తన తండ్రి ఆస్తి నుండి ఏమాత్రం వారసత్వంగా తీసుకోనని వాగ్దానం చేశారు. ఆపై ఈ విధముగా దుఆ చేశారు. ఓ అల్లాహ్! ఒకవేళ నీ మసీహ్ సత్యవంతుడే అయినచో, నేను సత్యవంతుడే అని విశ్వసించి బైఅత్ చేసినచో నాకు నీ సన్నిధి నుండే అనుగ్రహించుము. ఎవరి ముందు చేయి చాపకుండా చూడుము. అల్లాహ్ తాలా వారి ఈ కోరికను నెరవేర్చినాడు. ఆపై నీవు బైఅత్ చేయుటకు వేసి అడుగు నిజానికి సత్యమైనదేనని నిరూపించాడు. అంతేగాకా అల్లాహ్ తాలా అనేక మార్గాల ద్వారా వారికి సహాయంను అందించాడు. తమ గ్రామములో వారు ఒక పెద్ద మస్జిద్‌ను నిర్మించారు. ఏదో ఒక రోజు ఈ గ్రామస్థులు అహ్మదీయులు అవుతారనే నమ్మకాన్ని వెల్లబుచ్చారు. ఇదియే కాకుండా అనేక విధాలుగా తమ బంధువులకు, సోదర సోదరీమణులకు సహాయం చేసేవారు. వారి శ్రీమతి మరల ఇలా తెల్పినారు: వారికి వారి దుఆలు ఆమోదించ బడుతాయనే గట్టి నమ్మకం ఉండేది. అందుకు సంబంధించిన అనేక సంఘటనలను గూర్చి వారు వ్రాసారు.

వారి కుమార్తే సబిఅ ముస్తఫా ఇలా తెల్పినారు: మా తండ్రి గారి జీవితం ఆశయం కేవలం అల్లాహ్ తాలా ఉనికిని మరియు అతడు ఏర్పర్చిన ఖిలాఫత్ వ్యవస్థను అభిమానించడమే. అల్లాహ్ తాలాపై పరిపూర్ణ స్థాయిలో విశ్వాసం ఉండేది. నేను ఫలాన సమయంలో ఈ విధముగా దుఆ చేశాను . దానిని అల్లాహ్ తాలా ఈ విధముగా నెరవేర్చినాడని అనేక సార్లు మాకు తెలియజేసేవారు. ఎక్కడి నుండైన ఖలీఫతుల్ మసీహ్ గారి శుభప్రదం లభించినచో బాగుండునని ఎదరు చూసేవారు. ఎక్కడి నుండైన లభించినచో అందులో తమ భాగంను దాచుకొని, ఇతరులకు ప్రయోజనం చేకూర్చడం కొరకు మిగిలిన దానిని ఇతరులకు కొద్ది కొద్దిగా పంచిపెట్టేవారు. జల్సాలో పాల్గొన్న అతిథులకు కూడ కొంత రుచి చూపించుటకు ఆ శుభప్రదమైన పదార్థంను ఇంట్లో దాచిపెట్టేవారు. మరల వారిట్లు తెల్పినారు: మా తండ్రి గారికి పరిచయమున్న అనేక మంది నాకు ఫోన్ చేసి మేము మరల అనాథలుగా మిగిలిపోయిన భావన మాలో కల్గుతుంది అని వాపోయారు. పేదలకు సహాయం చేసేవారు. మరల వారిట్లనిరి: మేము లండన్‌లో ఉన్నప్పుడు టోటంగ్ నుండి గ్రీషన్ హాల్ రోడ్‌కు మకాం మార్చిన సమయంలో త్వరగా ఎక్కడైన ఇళ్ళు అద్దెకు దొరికినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులకు పూర్తి స్థాయిలో ఆతిథ్యం చేయవచ్చునని తల్లడిల్లేవారు. ఇళ్ళు తీసుకోదలచినచో ఖిలాఫత్‌కు

సమీపంలోనే ఇళ్ళును తీసుకోవాలని పదే పదే సూచించేవారు. ఇక్కడి నుండి దూరం ఏ మాత్రం వెళ్ళేవారు కాదు. మరల వారిట్లనిరి: మా తండ్రి గారు ఎంతో స్వచ్ఛమైన మనస్సుతో ప్రతి ఒక్కరికి సహాయం అందించేవారు. ఎవరైన ఏదైన బాధలో గాని ఇబ్బందిలో గాని ఉన్నచో వారి ఆ స్థితిని దూరం చేయుటకు ఎన్నో విధాలుగా ప్రయత్నించేవారు. వారు తమ అనారోగ్య సమయంలో నాకు ఈ చివరి ఉపదేశంను చేశారు. ఎల్లప్పుడు జమాఅత్‌తోనే ముడిపడి ఉండాలి, నమాజ్‌లు సలుపాలి, క్రమం తప్పకుండా ఖుర్ఆన్ మజీద్ పారయణం చేయాలి. అప్పుడే అల్లాహ్ తాలా సహాయమును అందించును.

వారిమరో కుమార్తె ఈ విధముగా వ్రాసారు: ముందుగా వారి కుమార్తె అభిప్రాయమును తెల్పినాను. ఇప్పుడు వారి పెద్ద కుమార్తె మదిహా ముస్తఫా గారు ఈ విధముగా తెల్పినారు: మా తండ్రి గారు నిస్సందేహముగా పల్లెటూరికి చెందినవాడే. ఎక్కువగా చదువుకోలేదు. కాని వారి ఆలోచనలు, వారి దూరదృష్టి మరియు జీవితపు విధానాలు వారిని చదువుకున్న వారికంటే ముందుకు తీసుకవెళ్ళాయి. నేటి ప్రపంచములో స్త్రీ, పురుషులకు సమానమైన ప్రాధాన్యతనిచ్చే ఇలాంటి వారు చాలా అరుదుగా కనిపిస్తుంటారు. వారు కూతుళ్ళను ఎప్పుడు భారముగా భావించలేదు. పైగా ఎవరికైతే కూతుళ్ళు ఉంటారో వారు అదృష్టవంతులు, వారు పని చేయు రోజులు ముగిసిపోయి విశ్రాంతి తీసుకొను రోజులు వచ్చును అని పదే పదే అనేవారు. మరల వారిట్లనిరి. వారు తమ కొడుకులు, కూతుళ్ళకు సమానమైన విద్యాబుద్ధులు, సంస్కారములను నేర్పించారు. అందులో ఎలాంటి లోటును రానివ్వలేదు. కాని వారు వీటితో పాటు తమ సంతానమును ప్రేమిస్తూనే దేవుని హక్కులు మరియు అతని దాసుల హక్కుల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించలేదు. పండుగ అయినను, కూతురి వివాహమైనను, మరేదైన పనిలో నిమగ్నమై యున్నను వారు ఎన్నడు కూడ నమాజ్‌ను వదిలి వేయలేదు. దేవునిపై నమ్మకాన్ని కల్గియుండేవారు. ఏ పని కూడ ఆగదు అని వారికి తెలుసు. అయినా కూడ వారికి ఒకవేళ ఏదేని చింతన ఉన్నచో అది కేవలం ప్రార్థనలలో ఏదేని లోపం ఉన్నచో అల్లాహ్ తాలా ఎక్కడ కోపగించునో అని మాత్రమే ఉండేది.

వారి కుమారుడు సర్ఫరాజ్ మహ్మూద్ గారిట్లు తెల్పినారు: మేము టూటింగ్‌లో ఉన్న సమయంలో కూడ నమాజ్ కొరకు మస్జిద్ ఫజల్‌కే వెళ్ళేవారము. ఏదేని కారణం చేత మస్జిద్‌లో నమాజ్ చదువే అవకాశం చేజారినచో అందరం కలిసి ఇంట్లోనే సామూహికముగా నమాజ్ చదవడంను తప్పని సరి చేసేవారు. మరల ఇట్లనిరి: జీవితంలో నీవు దేనిని సాధించాలనుకున్న కూడ అది కేవలం అల్లాహ్ తాలా ద్వారానే సాధ్యమవుతుందని నాతో అనేవారు. ఒకవేళ నమాజ్ సమయం అయినచో ఇతర పనులన్ని వీడి వారు ముందుగా నమాజ్‌యే సల్పేవారు. మరల వారి కుమారుడు ఇలా తెల్పినాడు: 15 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు నన్ను మా తండ్రిగారు తనతో పాటు ఫజర్ నమాజ్‌కు మస్జిద్‌కు తీసుకవచ్చేవారు. మరల వారిట్లనిరి: వారి దుఆల శుభములే నేడు మాకు అందుతున్నాయి. ఫజర్ నమాజ్ చదువి మస్జిద్ నుండి వచ్చినచో మస్జిద్‌కు వెళ్ళి వచ్చావా? లేదా? అని తెలుసుకునేవారు. ఒకవేళ ఏరోజైన అలసత్వం ప్రదర్శించినచో అల్లాహ్‌తో అవిధేయత చూపడం వలన నీకే నష్టం అని హెచ్చరించేవారు. అల్లాహ్‌కు నీ నమాజ్‌ల అవసరమే లేదు. ప్రతి మానవుడు తన కొరకే నమాజ్‌లు సల్పుతాడు. మరల ఇట్లనిరి: అనారోగ్యముగా ఉన్నప్పుడు మేము అంబులెన్స్‌ను పిలిపించినప్పుడు వారు చాలా దీర్ఘమైన శ్వాసను తీసుకోసాగారు. కాని ఆ సమయంలో కూడ వారు కూర్చొని లేదా పడుకొని నమాజ్ చదువే బదులు నిలబడియే నమాజ్ సల్పినారు. మరల ఇట్లనిరి: ఆసుపత్రిలోకి తీసుకవెళ్ళుచున్నప్పుడు మెట్ల వద్ద నమాజ్‌ను సామూహికముగా, అందరితో కలసి, సమయానుకూలముగా చదువుము అని తెల్పినారు.

మరల ఆతిథ్యం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులకు. ఇళ్ళు పెద్దగా ఉన్నందున జల్సాకు వచ్చిన అతిథులు సుమారుగా 40 మంది వరకు మా ఇంట్లోనే బస చేసేవారు. మస్జిద్ సమీపంలో ఇళ్ళు తీసుకున్నప్పుడు అది చాలా చిన్నదిగా ఉండేది. అయినా కూడ ఆ ఇంట్లో సుమారు 25 మంది వరకు బస చేసేవారు. ఆ ఇంట్లో 25 మంది బస చేయడం కష్టమైన పనియే. కాని ఎంతో సంతోషంగా వారిని బస చేయించేవారు. నేను కూడ వారిని అనేక సార్లు ప్రశ్నించగా, మేము మా అవసరాలు తీర్చుకొని ఇంటిని అతిథులకు అప్పగిస్తాము అని సమాధానము ఇచ్చేవారు. ధర్మమును, ప్రపంచమును రెండింటితో సమానంగా ముందుగా సాగాలని తెలుపేవారు. కాని ఇది అంత సులువైన పని కాదని కూడ అనేవారు. ఎప్పుడు ప్రాపంచిక సమస్య ఎదురైనను ధర్మమునకు ప్రాధాన్యతనివ్వుము అని తెలుపేవారు. వారి పిల్లలకు కూడ వారు ఈ విషయాన్ని ఎల్లప్పుడు తెలియజేసేవారు. మరల ఇట్లనిరి: మనదంతయు అల్లాహ్ తాలా జమాఅత్ యొక్క న్యాసము. అందుకే మనం దానిని కాపాడవలెను. ఆ న్యాసమును జమాఅత్ కార్యక్రమాల కోసం ఉపయోగించాలనే ఉద్దేశంతోనే దానిని వృద్ధి చేసుకోవాలి అనే పదే పదే తెలుపేవారు. చందా విషయంలో ఎన్నడు ఆలస్యం చేయకూడదని తెలిపేవారు. స్వయముగా ప్రతి నెల 1వ తేదిన తన చందాను చెల్లించేవారు. ఆపై ఇలా అనేవారు. జమాఅత్‌కు మన చందా అవసరం ఉన్నదని ఎన్నడు భావించకుము. చందా ఇవ్వడం వలన మనం అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని ఆకర్షించగలము. మరల ఇట్లనిరి: అనారోగ్యముగా ఉన్న చివరి రోజులలో వారికి వెంటిలేటర్ అమర్చడం జరిగింది. వారు కోమాలోకి వెళ్ళడానికి ముందు, తరువాత వారు కోమాలోకి వెళ్ళిపోయారు. వారు నాతో పలికిన చివరి పదాలు ఏమిటనగా, సర్ఫరాజ్ ఈ నెల 1వ తేది గడిచిపోయిన విషయం నాకు తెలుసు. నీవు వెళ్ళి నా బీరువాను తెరిచి చూడు. అక్కడ ఫైల్స్ ఉన్నాయి. అందులో నా చందాకు చెందిన వివరాలు ఉన్నాయి. కావున నీవు వెళ్ళి నా చందా మొత్తానికి చెల్లించుము. మరల గుర్తుంచుకొను విషయమేమనగా, ప్రతి నెల మొదటి తేదినే నీ చందాను చెల్లించుము. అందులో ఎలాంటి ఆలస్యమును చూపకుము.

వారి మామగారు కరామతుల్లాహ్ గారు ఇలా తెల్పినారు: ముస్తఫా గారు తన భార్య బంధువులందరి హక్కులను ఎంతో స్వచ్ఛతతో చెల్లించినాడు. ఈ భవదీయుడికి తన తండ్రి స్థానాన్ని కల్పించాడు. ముస్తఫా గారు తమ జీవితమంతయు అల్లాహ్ తాలా ప్రార్థనలలో, మరియు ఖిలాఫత్ పాదాల చెంత సేవ చేయుచూ జీవితంను జీవించారు.

అదే విధముగా వారి అల్లుడు బిలాల్ గారు ఈ విధముగా తెల్పినారు: ఖుర్ఆన్ మజీద్ యొక్క దుఆలు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలను వారు జిరాక్స్ తీయించి నాతో పాటు వారి పిల్లలకు మరియు బంధుమిత్రువులకు అందిస్తూ వాటిని చదువండి, ఖుర్ఆన్ దుఆలను గుర్తుచేసుకోండి అని తెలిపేవారు. మరల ఇట్లనిరి: మస్జిద్ ఫజల్‌లో ఇచ్చినటు వంటి దర్స్ యొక్క జిరాక్స్‌ను ఇంటికి తీసుకవచ్చి మరల దానిని చదవడంను నేను చూసేవాడిని. తన మిత్రులకు కూడ వాటిని చదువమని ఇచ్చేవారు. ఆ తరువాత ఫోన్ ద్వారా తన అహ్మదీయేతర సోదర సోదరీమణులకు, వారి పిల్లలకు కూడ వాటిని పంపేవారు. ఆ తరువాత ఫోన్ చేసి ఆ ఉపదేశాలను చదివారా? లేదా? అని అడిగి తెలుసుకునే వారు. అలా వారు ప్రచారం చేసేవారు. చాలా గొప్ప ఆతిథ్య ప్రియులు. సాధారణ రోజులలో కూడ ఎవరినో ఒకరిని తప్పకుండా భోజనం కోసం ఇంటికి తీసుకవచ్చేవారు. జల్సా సమయంలో 24 గంటలు అతిథులు వచ్చి పోతుండేవారు. అడుగవలసిన అవసరం ఏమిలేదు. దీనిని మీ ఇంటిగానే భావించి నిస్సంకోచముగా వస్తూ పోతూ ఉండండి అని వారికి తెలిపేవారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులకు వారు చాలా ప్రత్యేక గౌరవాన్ని ఇచ్చేవారు. ఎల్లప్పుడు మా ఇంటి తలుపులు మీకోసం తెరిచి ఉంటాయి అని అనేవారు. ఒకవేళ ఎవరైన జల్సా

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

సమయంలో ఒక సంవత్సరం వారి ఇంట్లో బస చేసి తరువాత సంవత్సరం మరోచోట బస చేసినచో బహుశా తన వలన ఏదైన పొరపాటు జరిగి ఉండ వచ్చునని పదే పదే చింతించేవారు. ఆతిథ్య మర్యాదలు బహుశా సరిగా చేయలేక పోవచ్చును అందుకే వారు ఈ సంవత్సరము రాలేదని బాధ పడేవారు. ఒకవేళ అవకాశం లభించినచో వారిని బలవంతముగా తమ ఇంటికి తీసుకవచ్చేవారు. వారు తమ వ్యాపారమును, ప్రాపంచిక కార్య కలాపాలను నమాజ్ సమయంలో కూడ ఆటంకం కలుగని విధముగా ఎంతో చక్కగా నిర్వహించుకునేవారు. పనులు వదిలివేసి నమాజ్ కోసం మస్జిద్‌కు చేరుకునేవారు.

అదే విధముగా వారి తోడి అల్లుడు సొహైల్ అహ్మద్ చౌద్రీ గారు ఇలా తెల్పినారు: వారికి మూడు విషయాలలో ఎంతో ఆసక్తి హద్దులు మీరి ఉండేది. వాటిలో మొదటిది ఆరాధనలు. రెండవది ఖిలాఫత్‌తో అనుబంధము. మూడవది ఆతిథ్యం. సోదరుడు ముస్తఫా గారి గృహము జల్సా రోజులలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అతిథులతో నిండిపోయి ఒక విశ్రాంతి భవనంగా కనిపించేది.

అస్లం ఖాలీద్ గారు మన ప్రైవేట్ సెక్రటరిలో సేవ చేయుచున్నారు. వారిలా తెల్పినారు: మా కార్యాలయానికి వారు ప్రతి రోజు వచ్చిపోయేవారు. వారు అనేక ప్రత్యేకతలను కల్గి ఉండేవారు. అధైర్యులు, సత్కార్యములో ముందుండేవారు, పేదలకు సహాయం చేసేవారు, ఆతిథ్యం, చందాలలో ఉదాహరణగా ఉండేవారు. ఎల్లప్పుడు ఏదేని పుణ్య కార్యము కొరకు ఎదురు చూసేవారు. కార్యాలయములో ఇతరుల నుండి పనులు తీసుకొని స్వయముగా చేసేవారు. ఇదే నా ఆర్జితం అని అనేవారు. ఇదే సరైన పని అంటూ ఆ తరువాత ఆనందంను వ్యక్త పరిచేవారు.

ఫహీమ్ అహ్మద్ భట్టి గారు వీరు కూడ ప్రైవేట్ సెక్రటరిలో సేవలందిస్తున్నారు. వీరు స్వచ్ఛంధ సేవకులు. వీరు ఇలా తెల్పినారు: వారు సుమారు 1992లో కార్యాలయములో పని ప్రారంభించారు. ఆ రోజులలో సేవకుల కొరత ఉండేది. అయినా కూడ ఎంతో క్రమబద్ధముగా సేవలందించేవారు. ఒక విధేయత గల, అంకిత స్వభావం గల సేవకులు. వారిలో చాలా ప్రత్యేకతలు గలవు. వారిలో ప్రత్యేకముగా మనకు కనిపించేవి, ఈర్ష్య పడేలా ఉండే విశిష్టత ఖిలాఫత్ పట్ల మనస్ఫూర్తిగా అభిమానంను కల్గి ఉండడం. వినయ విధేయతలు, చిన్న చిన్న విషయాలలో కూడ మార్గదర్శకాలు తీసుకునేవారు. అల్లాహ్ తాలా వారికి ఆర్థిక పరంగా చాలా అనుగ్రహించాడు. ఆ విషయమై ఎప్పుడు చర్చించినను కార్యాలయములో పని చేస్తున్నందున మరియు ఖిలాఫత్ గడప వద్ద పడి ఉన్నందున అల్లాహ్ తాలా నాకు ఈ శుభములను అనుగ్రహించాడని సమాధానము ఇచ్చేవారు.

డాక్టర్ తారీఖ్ బాజ్వా గారు ఈ విధముగా తెల్పినారు: వీరితో నాకు 1980, 81 మధ్య కాలం నుండి స్నేహం గలదు. వీరు అహ్మదియ్యత్ స్వీకరించిన నాటి నుండి మృతి చెందు నాటి వరకు వీరిని చాలా దగ్గరి నుండి పరీక్షించు అవకాశం లభించింది. అనేక విశిష్టతలు గల వ్యక్తిత్వం గలవారు. అల్లాహ్‌పై పూర్తి నమ్మకాన్ని, ఖిలాఫత్ పట్ల అమితమైన అభిమానాన్ని కల్గియుండేవారు. సింద్ ప్రాంతానికి వచ్చి తమ ఒక దూరపు బంధువు వద్ద నివాసముండేవారు. ఎందుకనగా పంజాబ్‌లో వారిపై భూ వివాదంపై కొన్ని కేసులు నమోదైనాయి. వీరు అక్కడి నుండి పోలీస్‌ల కంట పడకుండా వచ్చి ఇక్కడ నివసించసాగారు. మొత్తానికి అక్కడ వారికి అహ్మదియ్యత్ పట్ల పరిచయం ఏర్పడింది. క్రమం తప్పకుండా వారికి మూడు సంవత్సరాల పాటు ప్రచారం చేయడం జరిగింది. ఆ మధ్య కాలంలోనే వీరు అక్కడి అహ్మదీయుల మస్జిద్‌లో అజాన్ ఇచ్చేవారు. వారికి అజాన్ ఇవ్వడం మొదటి నుండే చాలా ఇష్టం. చివరికి వారు ఒక కల చూసిన తరువాత వెంటనే బైఅత్ చేసినారు. ఆ కల ఈ విధముగా గలదు. వారి ఇంటికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ సాలిస్ గారు వచ్చి చిరునవ్వు చిందిస్తూ నాకు ఇద్దరు యువసేవకుల అవసరం ఉన్నది అని అడుగుతారు. మరల వారు సలీం గారివైపు, ఆ తరువాత ముస్తఫా గారి వైపు సూచిస్తూ ఒకరు నీవు, మరొకరు నీవురండి అని తెల్పుతారు. ఆ తరువాత వారు బైఅత్ చేయడం జరిగింది. బైఅత్ చేయుటకు ముందు నుండే జమాఅత్ సమావేశాలలో పాల్గొనేవారు. బైఅత్ తరువాత స్వచ్ఛతలో చాలా ప్రగతి సాధించారు. ఎంతో శ్రద్ధతో జుమా ప్రసంగాలు, ప్రశ్నోత్తర కార్యక్రమాలను వినేవారు. ఫలితముగా వారిలో ఎంతటి నమ్మకం ఏర్పడిందనగా ఇకపై అహ్మదీయేతర మౌల్వీలకు నేను ఒక్కడినే చాలు అని అనేవారు. నా ముందు ఎవరు కూడ నిలువలేరు అని కూడ అనేవారు. అనేక సార్లు వారికి ఉమ్రా చేయు భాగ్యము లభించింది. ఆ తరువాత వారికి అల్లాహ్ తాలా 2010లో హజ్ చేయు భాగ్యమును కల్పించినాడు. ఖాదియాన్ పట్ల కూడ చాలా అభిమానం ఉండేది. అందరికన్న ముందే అక్కడికి చేరుకునే వారు. కేంద్రములో గృహము నిర్మించుకోవాలనే కోరిక వారికి కల్గినందున అక్కడ వారు గృహాన్ని నిర్మించి ఆ తరువాత జమాఅత్‌కు అప్పగించారు.

డాక్టర్ ఇబ్రాహీం నాసిర్ భట్టి గారు, వారికి వైద్యం చేసేవారు వారు ఇలా తెల్పినారు. నాకు గులాం ముస్తఫా గారు చాలా కాలం నుండి తెలియదు. కేవలం వారి చివరి అనారోగ్య కాలంలోనే వారిని పర్యవేక్షణాధికారిగా చూసు భాగ్యము లభించింది. దైవికముగా వీరు ఆ ఆసుపత్రిలోని డాక్టర్‌యే. అలా ముస్తఫా గారు వారి పేషేంట్‌గా మారిపోయారు. వారిట్లు తెల్పినారు. వారిని చివరి అనారోగ్య స్థితిలోనే చూడు అవకాశం లభించింది. ఇంత తక్కువ కాలంలో నేను వారిలో కొన్ని విషయాలను గుర్తించాను. అవి వివరించదగినవి. వారట్లనిరి: కరోనా వైరస్ వలన తీవ్ర అస్వస్థతకు గురి కావడం వలన వారు అల్లాహ్ తాలా ప్రీతినే తన ప్రీతిగా భావించేవారు. నాకు గుర్తున్న విషయమేమనగా, నేను వారి వద్దకు వచ్చి, మీకు తీవ్ర అస్వస్థత ఉన్నందున స్వస్థత సాధ్యకాకపోవచ్చును అని వారితో అనగా, ముస్తఫా గారు నా మాటలు విన్న తరువాత కొద్ది సేపు మైనంగా ఉండి, ఆ తరువాత అల్లాహ్ ప్రీతిపైనే నాకు ప్రీతి గలదు అని సమాధానమిచ్చారు. వారి ముఖముపై ఎలాంటి బాధగాని, ఆవేదనపు చిహ్నాలు గాని కనిపించలేదు. ఎంతో సంతృప్తి కరంగా ఉండేవారు. మరల డాక్టర్ గారు ఇలా తెల్పినారు: నన్ను ఆశ్చర్యపర్చిన వారి రెండవ విశిష్టత ఏమిటనగా, వారు ఖిలాఫత్ పట్ల చాలా అభిమానాన్ని కల్గి ఉండేవారు. తీవ్ర అస్వస్థత వలన వారికి సి.పి.ఏ సి అమర్చవలసి వచ్చేది. ఇది ఆక్సీజన్‌ను అందించునట్టి చాలా అధునాతమైన మిషన్. ఇది కొన్ని సందర్భాలలో మానవున్ని ఆందోళనకు గురి చేస్తుంది. బాధ వలన చాలా భయంకర స్థితిని ఏర్పరుస్తుంది. మిషన్ వలన వారికి చాలా బాధ కలిగేది. అప్పుడదు వారి కుటుంబ సభ్యులు నా వైపు నుండి డాక్టర్లకు ఈ విధముగా సందేశాన్ని అందిస్తారు. ఖలీఫా గారు ఈ విధముగా సందేశాన్నిచ్చారు. డాక్టర్ల సూచనల మేరకు అనుసరించండి. వారికి నా సందేశం అందించగానే వారు విశ్రాంతి పొందుతారు. ఎంతో ఓర్పుతో మిషన్ యొక్క బాధను అనుభవించేవారు. వారికి ధైర్యం చేకూర్చినట్లు అయ్యేది. శరీరం ఒక్కసారిగా సర్దుకుంటుంది. మరల వారిట్లు తెల్పినారు: వారికి స్వస్థత చేకూరుతుందని వారు హోమియోపతి మందులు వేసుకునేవారు కాదు. కేవలం నేను వారికి ఈ మందులను నిర్ణయించాననే కారణంతోనే వేసుకునేవారు. డాక్టర్ గారు మరల ఇలా తెల్పినారు: ఖిలాఫత్ పట్ల వారికి ఉన్నటు వంటి ఇలాంటి వినయ, విధేయతలకు ఇంతటి అసాధారణమైన ఉదాహరణలను చూసి ప్రభావితుడిని కాకుండా ఉండలేక పోయాను.

అల్లాహ్ తాలా ఈ మృతులందరి స్థాయిని పెంచుగాకా! అల్లాహ్ తాలా మరియు అతని ధర్మము పట్ల వారు చూపించిన విధేయత, మరియు వారు తాము చేసిన బైఅత్ వాగ్దానమును నెరవేర్చుటకు చేసిన ప్రయత్నములకు మించిన ప్రేమాభిమానాలతో వారితో వ్యవహరించుగాకా!. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా వీరందరు అమరులు. అల్లాహ్ తాలా వీరి సంతానాన్ని కూడ తమ సంరక్షణలో సురక్షితముగా కాపాడుగాకా!. అల్లాహ్ తాలా వారికి వారి పూర్వికుల సత్కార్యములను అలవర్చుకొని వాటిని నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!. అల్లాహ్‌తాలాను ప్రేమించువారలుగా వీరిని తీర్చిదిద్దుగాకా!. జమాఅత్‌తో మరియు ఖిలాఫత్ అహ్మదియ్యత్ ఎల్లప్పుడు విధేయతతో వ్యవహరించుదురు గాకా!. వారి పూర్వికులు వారి కోసం చేసిన దుఆలు అల్లాహ్ తాలా వారికి పక్షంలో పూర్తి చేయునుగాకా!. (ఆమీన్)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 04 JUN 2020 Issue No. 23.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

(2వ పేజి తరువాత చదువుము) ప్రియ శ్రోతలారా! ఆ సమావేశంలో ఆర్యులు ఇస్లాం ధర్మముపై, ఇస్లాం ధర్మస్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవితంపై చేసిన ఆరోపణలకు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) తమ రచనలో ఒకటైనా చష్మామాఆరుఫత్ పుస్తకంలో కూలంకుశంగా సమాధానాలను వ్రాసిరి. అదే విధముగా హజ్రత్ ఖాతమున్నభియ్యీన్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుగ్రహం మరియు ఇస్లాం ధర్మము సజీవ ధర్మమని విజ్ఞాన, వివేక ఆధారాలతోనే గాకా, తమ ఉనికిని కూడ అందుకు ఆధారముగా చూపిరి.

ఇస్లాం ధర్మము సజీవ మైనదని, తెల్పుచు వారు (అ) ఇతర ధర్మాల వారిని పోటికి ఆహ్వానించుచూ ఇట్లు తెల్పిరి.ః-

ఈ భూమిపై ఇస్లాం ధర్మము ఎంత పవిత్రమైనదనగా, దాని సత్యతను నిరూపించుటకు ఒకవేళ అవిశ్వాసులందరు ఒకవైపు ఉండి, మరోవైపు నేను ఒక్కడినే ఉంటూ, మా దైవ ఆస్థానంలో ఏదేని అద్భుతంను ప్రదర్శించమని ప్రార్థించినచో అతడు తప్పకుండా నా ప్రార్ధనను ఆలకించి నాకు సహాయమును అందించునని నేను నిశ్చయముగా తెల్పుచున్నాను. కాని గుర్తుంచుకోవలసిన మరో విషయం ఏమిటనగా ఆ సహాయం నేను వారందరి కన్నా ఉత్తముడైనందునే కాకుండా కేవలం నేను మనస్ఫూర్తిగా హజ్రత్ ముహమ్మద్ (స) ను విశ్వాసించిన కారణం చేతనే లభించును." (చష్మా-ఎ-మాఆరుఫత్-పుట 324)

అదే విధముగా 1893 వ సం॥ లో అమృతసర్ పట్టణ సమీపంలో గల జండియాల అనే ప్రాంతంలో క్రైస్తవులతో (జంగే ముఖద్దస్) పవిత్ర యుద్ధం నామముతో చర్చా సమావేశం నిర్వహించబడినది. డాక్టర్ మార్టన్ క్లర్క్ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) మరియు వారి (అ) అనుచరులను తేనేటి విందుకు ఆహ్వానించగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) కేవలం అతడు హజ్రత్ ముహమ్మద్ (స) ను దూషించి నందున మరియు వారి (స) ని అసత్యపు ప్రవక్తగా (నవూజ్ బిల్లాహ్) భావించినందున ఆ తేనేటి విందును నిరాకరించిరి. ఆ ఆహ్వానంను వారు (అ) ఇష్టపడకుండిరి. అంతే గాక వారి తప్పుడు సిద్ధాంతాలను ఖండించే విషయములో కాకుండా మరే సందర్భములో కూడ వారితో కూర్చోవడానికి మన మనస్సు అంగికరించ కూడదని తేల్పిరి. (సీరత్ మసీహ్ మౌవూద్ (అ) సేకరణ యాకుబ్ అలీ ఇర్ఫాని గారు 272)

ప్రవక్త పట్ల గల పౌరుషమునకు చెందిన మరోక సంఘటణను వినుము.ః-

వారి (అ) పినతల్లి (మిర్జా గులాం హైదర్ గారి భార్య) గారి నోటి నుండి ప్రవక్త సల్లల్లాహ్ (అ) ను గౌరవించుటలో చిన్న తప్పిదము జరిగినది. అందుకు వారికి తమ పినతల్లి పట్ల గల గౌరవ మర్యాదలు, ప్రేమ పూర్వక భావాలు ఉన్నా కూడ, వారి (అ) కి ఆ సంభాషణ వలన చాలా బాధ కల్గినది, ఫలితముగా వారు భుజించుచున్న భోజనంను వీడి వారి ఇంటి నుండి బయటకు వచ్చిరి. ఆ తరువాత వారి ఇంటికి వెళ్ళడమే మానివేసిరి. (సీరత్ మసీహ్ మౌవూద్, సంపుటి 2, పుట 270)

అల్లాహ్! అల్లాహ్! తమ ప్రియతమ గురువు కోసం ఎంతటి పౌరుషం, ఎంతటి ఉన్నత్తమైన ఆదర్శమును, సులక్షణాలను ప్రదర్శించుటకు ధైర్యం చూపిరి.

గౌరవనీయులైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) అవతరించిన కాలంలో ఇస్లాం ధర్మము ఇతర ధార్మికులతో ఎంతో అవమానము, ఎన్నో ఆరోపణలను ఎదుర్కొను చుండెను. ప్రత్యేకించి క్రైస్తవ ఫాధ్రిలు హజ్రత్ ముహమ్మద్ (స) పవిత్ర జీవనంపై హృదయ విషాదకర మాటలతో దాడులు చేయసాగిరి. వారి అవమానాలతో, వారి హేళనలతో, వారి దుష్పదాలతో విసుగు, కలత చెందిన వారు (అ) ఇట్లు హెచ్చరించిరి.

"ఆ వ్యతిరేకులు మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పావనమైన జీవితం, వారి సులక్షణాలపై చేసే హేళన, దుస్సంభాషణలు నా హృదయాన్ని గాయపర్చినాయి. దేవుని పై ప్రమాణం చేసి చెబుతున్నాను. నా సంతానమంతయు మరియు వారి సంతానము, వారి సంతానపు సంతానము, నా మిత్రులు, నా సహాయకులు, నా సన్నిహితులు నా కన్నుల ముందు హతమార్చబడినను లేదా నా చేతులు, కాళ్ళు నరకి వేసినను, నా ఆకాంక్షలన్ని నానుండి దూరం చేసినను నాకు ఎలాంటి బాధ కలుగదు కాని, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిపై అపవిత్ర దాడులు చేసినచో వాటి కన్న అధికముగా బాధ కల్గును. "

(అనువాదము: అరబీ ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి5, పుట 15)

ప్రియమైన శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రియతమ నాయకుడి అనుసరణలో ఎంతగా లీనమైనారో మనకు ఈ విషయము ద్వారా తెలియును. వారి(అ) జీవితంలోని ప్రతి అడుగులో, ప్రతి కదలికలో వారి(అ) గురువు గారి అనుసరణకు చెందిన ఆనవాళ్ళు మనకు అధికముగా లభించును. ఈ ఆంశంలో నేను ముందుగా హజ్రత్ డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ (ర) గారి ఒక ప్రమాణ పూర్వక అంశంను మీకు వినిపించెదను. వారు ఇట్లు తెల్పిరి:

"నేను దేవునిపై ప్రమాణం చేసి తెల్పునది ఏమనగా.........హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి హజ్రత్ ఆయిషా (ర) " కానా ఖుల్ఖుహు ఖుర్ఆన్" అని సత్యమును పలికినట్లు, నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారిని గూర్చి "కానా ఖుల్ఖుహు హుబ్బ ముహమ్మదిన్ వ ఇత్తబాయిహి అలైహిస్సలాం అని నిశ్చయముగా తెలుపెదను" (సీరతుల్ మహ్దీ, ఉల్లేఖన సంఖ్య 975).

## ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz